

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 07, మార్చి 2024 | 16 పేజీలు


## రైతాంగ ఆర్థిక బలోపేతానికి రైతునేస్తం



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఆరుగాలం కష్టించి పంటలు పండించే రైతాంగ ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం చేయూత ఇవ్వాలని గొప్ప సంకల్పబలంతో రైతువేదికల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు నేరుగా అందించాలన్న గొప్ప ఉద్దేశంతో రాష్ట్ర

8లో...

# ఎల్ఆర్ఎస్ ఫీజ్ వద్దు





16 పేజీలో

- కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిపై నిరసనలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ధర్నాలు

వరంగల్, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఎల్ఆర్ఎస్ ఫీజ్‌ను రద్దు చేయాలని బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసనలు తెలిపింది. ఎల్ఆర్ఎస్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరికి నిరసనగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలకు బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. ఈ మేరకు వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ధర్నాలకు దిగారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసనగా జనగామలో

# సర్వం సిద్ధం



వివరాలు 2లో..

- భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, క్యూలైన్ల ఏర్పాటు
- విద్యుత్‌కాంతులతో మెరిసిపోతున్న స్వామి వారి అలయం
- భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు
- ఏటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పొలీసుల బందోబస్తు

కురవి,ప్రభాతవార్త: మహాశివరాత్రి సందర్భంగా భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. కళ్యాణమండపం వద్ద బారికెడ్లు ఏర్పాటు చేశారు.

-కురవి క్షేత్ర మహాత్యం:

ఉమ్మడివరంగల్ జిల్లాలోని నూతనంగా ఏర్పడ్డ మహబూబాబాద్ జిల్లాకు తొమ్మిది కిలోమీటర్ల దూరంలో మహబూబాబాద్-మరిపెడ జాతీయ ప్రదాన రహదారిపై

# మానుకోట ఎంపీ సీటు దక్కేది.... ఎవరికి?

వివరాలు 9లో..



- -ఎస్టీ నియోజకవర్గమైన పోటీకి ఆశావాహులు అధికం
- -పావులు కదుపుతున్న నాయకులు
- -రసవత్తరంగా మారిన మానుకోట ఎంపీ సీటు రాజకీయం
- -పేద విద్యార్థులకు సొంత డబ్బుతో ఉచిత విద్యను అందిస్తున్న బానోత్ మోహలాల్
- -బిఆర్ఎస్ అభ్యర్థిని ప్రటించడంతో కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై పెరుగుతున్న ఉత్కంఠ
- ప్రజల చూపు మోహన్‌లాల్ వైపు

9వ పేజీలో


ప్రభాతవార్తప్రతినిధి-వరంగల్: రాబోయే పార్లమెంట్ ఎన్నికల హడావుడి మొదలైంది. బీజేపీ పార్టీ తన అభ్యర్థులను ప్రకటించి ప్రచారం కూడా మొదలు పెట్టింది. ఏకంగా దేశ ప్రధాని రాష్ట్రంలో రెండు రోజుల పర్యటన చేపట్టి ఎక్కువ మొత్తంలో ఎంపీ స్థానాలు గెలవాలనే తపనతో ముందుకు సాగుతోంది. అందుకు అనుగుణంగా పలు

# అందోళనలో... రైతాంగం

- అంతుచిక్కని తెగుళ్లతో...
- ఎండుతున్న వరి పంటలు
- పంటలు కోల్పోయి రైతుల ఆందోళన
- స్పందించని వ్యవసాయ అధికారులు

చెన్నారావుపేట, ప్రభాతవార్త

అంతుచిక్కని తెగుళ్లతో వరి పంటలు పాడైపోతుండగా ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతులు దిగాలు పడుతున్న సంఘటనలు మండలంలో నెలకొన్నాయి. ఈ ఏడాది రబీ కాలంలో మండలంలో వరిపంటలు రైతులు ముమ్మరంగా సాగు చేశారు. ఇందులో భాగంగానే చెన్నారావుపేట



వివరాలు 2లో..

# రికార్డు స్థాయిలో మేడారం... హుండీ ఆదాయం

- హుండీ ఆదాయం రూ.13,25,22,511 లు
- గత జాతరతో పోల్చుకుంటే ఈసారి రెట్టింపు
- పూర్తయిన మేడారం జాతర హుండీల లెక్కింపు
- మొత్తం 540 హుండీలను లెక్కించిన అధికారులు
- 779 గ్రా 800 మి.గ్రా బంగారం, 55 కిలోల వెండి

2లో..

ములుగు,ప్రభాతవార్త : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మల హుండీల లెక్కింపు బుధవారంతో

# ఔషధాలతో అనారోగ్యం

## -తగ్గుతున్న రోగనిరోధక శక్తి

పరకాల- ప్రభాతవార్త:

ప్రాణహాని జరుగకుండా చూడాల్సిన వైద్యులే అనారోగ్యానికి కారకుల వుతున్నారు. చికిత్స కోసం రోగులు ఆసుపత్రికి వస్తే చాలు కొందరు వైద్యులు అవసరానికి మించి మందులు రాస్తున్నారు. ఈ తరహా మందుల వ్యాపారం పరకాల పట్టణంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. రోగికి చికిత్సలో భాగంగా రాస్తున్న మందులు తాత్కాలిక ఉపశమనాన్ని కలిగిస్తున్నప్పటికి భవిష్యత్‌లో దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా దీని వల్ల రోగ నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉంటుందన్నారు. పట్టణంలో ఏ ఆసుపత్రికి వెళ్లిన రోగికి వేలాది రూపాయలు ఖర్చు అవుతున్నాయి. అవసరం లేనప్పటికి రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ అందినంత ఫీజును డాక్టర్లు వసూలు చేస్తున్నారు. దీంతో పాటు మందు బిల్లలు, ఇంజక్షన్‌లతో వారి ఆర్థిక ప్రయోజనాల కోసం రోగులకు అంటగడుతున్నారు. పరకాల డివిజన్‌లో వందల్లో ఉన్న మెడికల్ షాపుల్లో మెజార్టీ దుకాణాలు డాక్టర్ల సహాయంతో ఈ వ్యవహారాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఇందులో కొంత మంది మాత్రం వైద్యో నారాయణో హరి అన్న సూక్తిని అక్షరాలుగా పాటిస్తూ నిజాయితిగా విధులు నిర్వహిస్తున్నారు.

**అవగాహన లోపం...రోగులకు శాపం..**

చికిత్సకు వచ్చే వారిలో చాలా మందికి వైద్యం పై అవగాహన లేకపోవడం మెడికల్ షాపుల యాజమానులకు,వైద్యులకు వరంగా మారుతుంటే రోగులకు మాత్రం శాపంగా మారుతోంది. విద్యాధికు నుంచి నిరక్షరాస్యుల వరకు ఈ దోపిడికి గురవుతూనే ఉన్నారు.ఎంత చదువుకున్నా చదువుకోలేకపోయినా ఏ మందు అవసరమో కాదో తెలియని స్థితిలో మొత్తం మందులు కొనాల్సి వస్తుంది.డాక్టర్లు వ్రాసిన మందులు కొనకపోతే రోగం తగ్గదనే భావనతో చికిత్సకు వచ్చిన వారు మొత్తం మందులు కొనుగోలు చేస్తున్నారు.ఈ బలహీనతను గుర్తించిన డాక్టర్లు తమ ఇష్టానుసారంగా మందులు రాస్తు న్నారు.అవసరానికి మించి మందులు రోగులు తీసుకుంటు ఒడటంతో రాబోయే రోజుల్లో ఇతర మందులు పనిచేయని పరిస్థితి ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.అంతేకాకుండా డాక్టర్లు రాసే హైడోస్ మందులు, అధిక మందుల వల్ల రోగ నిరోధక శక్తి కూడా తగ్గే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.ఈ విషయం వైద్యులకు తెలిసినప్పటికి స్వప్రయోజనాల కోసం ఈ తతంగాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు.

**కమీషన్ల కక్కుర్తే ప్రధాన కారణం...**

ఈ మందుల దంగా వెనుక కమీషన్లే ప్రధాన కారణమవుతున్నాయనే ప్రచారం ఉంది.వివిధ కంపెనీలు,మెడికల్ షాపులు అమ్మకాలపై డాక్టర్లు అందిస్తున్న కమీషన్ వల్లనే అవసరానికి మించిన మందులను రాయడం నిరంతరంగా కొనసాగుతోంది.కొన్ని మెడికల్ షాపుల యజమానులు ఆస్పత్రుల యాజయాన్యాలతో చేసుకున్న ఒప్పందం మేరకు వైద్యశాలల అద్దె నెలనెలా చెల్లిస్తున్నారంటే మెడికల్ షాపుల వ్యాపారం ఎలా సాగు తుందో అర్థం చేసుకోవచ్చు.ఒప్పందంలో భాగంగా మందులు ఎక్కు వగా రాయాలని వైద్యులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తుంది.వీటితో పాటు ఫార్మా స్యూటికల్ కంపెనీలు వారి ఉత్పత్తులను మార్కెట్లోకి ప్రవేశ పెట్టడానికి పెద్ద ఎత్తున కమీషన్లు డాక్టర్లకు మార్జిన్లు మెడికల్ షాపులకు ముట్టచెప్పుతున్నట్లు సమాచారం.

**నియంత్రణ కరువు...**

ఇంత జరుగుతున్న వీటిని నియంత్రించాల్సిన డ్రగ్ ఇన్ స్పెక్టర్లు,జిల్లా వైద్యశాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.నిబంధనలకు వ్యతిరేకంగా మెడికల్ షాపులు నడుస్తున్నా వీటిపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.ఈ వ్యవహారాన్ని చూసిచూడనట్లు వ్యవహ రిస్తున్నందుకు డ్రగ్ ఇన్ స్పెకటర్లకు మాముళ్లు యుదుతున్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి.మెడికల్ షాపుల నిర్వాహణలో భారీ లాభాలు వస్తున్నాయని తెలిసిన కార్పోరేట్ ఆస్పత్రులు గల్లోకో అవుట్ లెట్ తెరుస్తున్నాయి.

# అంతుచిక్కని తెగుళ్లతో...
# ఎండుతున్న వరి పంటలు

మొదటి పేజీ తరువాయి :



కోపాకుల చెరువుతో పాటు పాకాల ఆయకట్టు వెంట వరిపంటలు విస్తారంగా సాగయ్యాయి. సాగైనప్పటి నుండి ఏపుగా ఎదిగిన పంటలను చూసిన రైతులు సంతోషం మూడు నాళ్ల ముచ్చటగానే మారిపోయింది. ప్రస్తుతం ఏపుగా ఎదిగిన వరి పంటలు చిగుళ్ల గోదుమ రంగులో మారి ఎరుపుగా ఉండి ఎండిపోతున్నాయంటున్నారు. గత పక్షం రోజుల నుండి పంటలకు ఇదే పరిస్థితి నెలకొందంటున్నారు. చెన్నారావుపేటలోని కంది కృష్ణారెడ్డికి చెందిన ఎకరం వరి పొలంలో సగానికి పైగా పాడైపోయింద న్నారు. ఇంతే కాకుండా పాఖాల పరివాహం వెంట ఎండిన పంటలే కనిపిస్తు న్నాయంటున్నారు.

**-రైతుల ఆందోళన....**

కాగా వరి పంటలు ఇలా ఎండిపోతుండటంతో రైతన్నలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి పంటలు కోల్పోయి నష్టపోయామంటున్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదంటున్నారు. ఉన్న పంటలు సైతం చేతికి అందే పరిస్థితి లేదంటున్నారు.

**-వ్యవసాయ అధికారులు పంటలను పరిశీలించాలి...**

వరి పంటలు ఇలా పాడైపోతుంటే శాస్త్రవేత్తలు వాటిని చూసిన దాఖలాలు లేవని రైతులు పేర్కొంటున్నారు. పంటలకు సోకిన తెగుళ్లు, వైరస్‌లు అంతుపట్టడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంటలను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు రైతులు కోరుతున్నారు.

# వీరభద్రస్వామి జాతరకు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి :



రహదారిపై పెద్దచెరువును అనుకొని కురవి గ్రామం కలదు. మండలకేంద్రం నందు వెలిసి ఉన్న భద్రకాళిసమేత వీరభద్రస్వామి ఆలయం, ఉప ఆలయాలు అయిన శివాలయాలు, నాగేంద్ర స్వామి ఆలయాలు కలవు. 850 సంవత్సరంలో వెంగి రాజధానిగా చేసుకొని పాలించు చాలిక్యుల సామంతులైన రాష్ట్రకుట రాజైన భీమరాజు కురవి నగరంను రాజధానిగా చేసుకొని పాలించేవారు. కురవి అనగా గోరింటాకు లేదా ఎరుపు అని అర్థం. వీరభద్ర స్వామి ఆలయం కూడా భీమరాజు నిర్మించినట్లు ప్రతీతి. ఇతని తర్వాత కాకతీయుల స్వతంత్ర రాజు ఒకటవ బేతరాజు ఆలయ జీర్ణోద్ధారణ గావించినట్లు అనంతరం రెండవ బేతరాజు కురవికి ఆనుకొని ఉన్న పెద్దచెరువు తటాకం త్రవ్వినట్లు ప్రతీతి. కోరిన కోర్కెలు తీర్చే కురవి వీరన్న, భక్తుల కోర్కెలు తీర్చే ఆపద్బాంవుడు, సంతాన ప్రదాత శ్రీ భద్రకాళిసమేత వీరభద్రస్వామిగా కొలువై ఉన్నాడు. ఆలయంలో స్వామివారు పదమటిముఖమై, దశహస్తుడై, రౌద్రపరాక్రమంతో భక్తులకు దర్శనమిస్తాడు. స్వామివారి దక్షిణహస్తంలోని ఒక హస్తంలో ఖడ్గం, రెండవ హస్తం త్రిశూలం, మూడవ హస్తంలో పుష్పం, నాల్గవ హస్తంలో ఖడ్గం దర్శన మిస్తాయి. అదేవిధంగా స్వామివారికి సమాంతరంగా ఇరువైపులా లింగా కారంలో పరమశివుడు దర్శనమిస్తాడు. స్వామివారికి ఎడమవైపు చతుర్భు జము కలిగి శ్రీ భద్రకాళి అమ్మవారు ఉండగా అమ్మవారికి



కుడవైపున మొదటి హస్తం త్రిశూలం, రెండవ హస్తంలో స్వల్పసిద్ధితో హృదయాన్ని స్పందింపచేయునట్లుగా సదా అభయమిస్తూ వామ హస్తములలో మొదటి హస్తంలో పద్మము, రెండవ హస్తములో భువిని శాశ్వతంగా నిలుపుమని ఆశీర్వదించినట్లు దర్శనమిస్తుంది. ఆలయానికి దక్షిణదిక్కున శ్రీభద్రకాళి అమ్మవారు స్వయంభుగా వెలసి భక్తుల కోర్కెలు తీర్చి పూజలు అందుకుంటున్నారు.

**-జాతరకు గట్టి బందోబస్తు: డీఎస్పీ తిరుమలరావు**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎలాంటి అసౌకర్యం కలుగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 10మంది సీఐలు, 20మంది ఎస్సైలు, 300మంది పోలీస్ సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆలయ చుట్టుప్రక్కల ఉన్న చిరువ్యాపారస్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించలాన్నారు.

# ఇబ్రహీంపేట గ్రామంలో మెడికల్ క్యాంపు

హాలియా, ప్రభాతవార్త, మార్చి 6:



హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలో బుధవారం రెండవ వార్డు కౌన్సిలర్ యడవల్లి అనుపమ నరేందర్‌రెడ్డి అధ్వర్యంలో మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈసందర్ భంగా యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గత కొద్ది రోజుల నుంచి ప్రజలు విషజ్వరాల భారీన పడి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం మెడికలన క్యాంపును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈమెడికల్ క్యాంపులో ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించడం, ఒళ్ళ నొప్పులతో బాధపడుతున్న వారికి మెడిసిన్‌లను అందజేశారు.

# రికార్డు స్థాయిలో మేడారం హుండీ ఆదాయం

ములుగు, మార్చి 6, ప్రభాతవార్త :

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మల హుండీల లెక్కింపు బుధవారంతో పూర్తయింది. మొత్తం 540 హుండీలను లెక్కించగా రూ. 13,25,22,511 లు ఆదాయం వచ్చింది. ఇది గత జాతరతో పోల్చితే ఈ సారి రెట్టింపుగా ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొంటున్నారు. 540 హుండీలు లెక్కించగా 779 గ్రాముల 800 మిల్లీ గ్రాముల బంగారం, 55 కిలోల 150 గ్రాముల వెండి కానుకల రూపంలో భక్తులు సమర్పించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. మేడారం జాతర ఫిబ్రవరి 21 నుండి ఫిబ్రవరి 24 వరకు జరుగింది. అయితే జాతరకు ముందుగానే సుమారు నెల రోజుల నుండి భక్తులు మేడారం వచ్చి సమ్మక్క సారలమ్మలను దర్శించుకునే మొక్కులు చెల్లించుకున్నారు. దీనితో గతంలో పోల్చితే భక్తులు రెట్టింపు సంఖ్యలో మేడారం వచ్చి సమ్మక్క సారక్క లను దర్శించుకొని మొక్కులు చెల్లించి హుండీలలో కానుకలు సమర్పించుకున్నారు. లెక్కించగా వచ్చిన హుండీ ఆదాయం డబ్బులను బ్యాంకులో జమ చేసినట్లు అధికారులు తెలిపారు.



# క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులను ఉన్నత శిఖరాలను చేర్చుతుంది

## ది స్టాండర్డ్ స్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర్ రావు

**హాలియా, మార్చి 06, ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని కరస్పాండెంట్ చంద్రశేఖర్ రావు అన్నారు. దిస్టాండర్డ్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించిన 49వ వార్షికోత్సవ వేడుకలలో ఆయన మాట్లాడారు. పరీక్షకు కోచింగ్ ఇస్తూ తనకంటూ ఓ ప్రత్యేకంగా నిలిచిందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం నిర్వహించే ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో దిస్టాండర్డ్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డులు అందుకోవడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. నవోదయ వంటి పోటీలకు విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన శివరాత్రి ఉత్సవాలు



## శివపార్వతులను దర్శించుకున్న ఎమ్మెల్యే

*గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త*

గూడూరులోని సనాతన శివాలయంలో బుధవారం నుండి మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు బుధవారం ఉదయమే అంకురార్పణ జరిగింది. ఆలయ పూజారి భానుశాస్త్రి ఆధ్వర్యంలో అర్చకుల బృందం వేద మంత్రాల మధ్య ముందుగా పొందుపరచిన విధంగా ఉత్సవాల ప్రక్రియను ప్రారంభించారు. సుప్రభాత సేవతో ఆలయంలో పూజా కార్యక్రమాలు ప్రారంభం కాగా సాయంత్రం వరకు యాగశాలలో గణపతి, రుద్ర హోమాలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని అలంకరించడంతో పాటు పట్టణ ప్రధాన వీధుల్లో లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసారు. దీంతో పూజా కార్యక్రమాల సమయంలో పఠించిన వేద మంత్రాలు పట్టణంలో ప్రతిధ్వనించాయి. ఇదిలా ఉండగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ బుధవారం మండలంలో తన పర్యటన సందర్భంగా తొలుత గూడూరులోని శివాలయాన్ని సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న ఉత్సవాల గురించి తెలుసుకున్నారు. ఆలయంలో శివపార్వతులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా మూడు రోజుల పాటు జరిగే శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆలయ కమిటీ పూర్తి చేసింది. పలువురు భక్తులు కూడా ఉత్సవాల నిర్వహణ కొరకు ఆర్థిక పరంగా తమ తోడ్పాటునందించేందుకు ముందుకొస్తున్నారు.




# అలరించిన స్వయంపాలనదినోత్సవం

*కేసముద్రం, మార్చి 6, ప్రభాతవార్త*

పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయంపరిపాలనా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఉపాధ్యాయుల అవతారమెత్తిన చిన్నారులు తరగతి గదుల్లో బోధించిన తీరు చూసి ఉపాధ్యాయులు ముచ్చట పడ్డారు. పాఠ్యాంశాల బోధనలో ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. వీటిని ముడుపు ప్రమీలరవీందర్ అందజేసినట్లు హెచ్ఎం బాణాల ప్రమీల తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాలి

## సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ పురుషోత్తం

*గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త*



వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఓటరు తన ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కలిగించేందుకు కృషి చేయాలని డిఆర్డిఓ పురుషోత్తం కోరారు. గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతి కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులను ఓటు హక్కు వినియోగంపై చైతన్య పరచేందుకు రూపొందించిన ప్రణాళికను అమలు పరచే దిశగా పంచాయతి కార్యదర్శులు దృష్టి సారించాలని కోరారు. ఓటరు సంకల్ప పత్రాలను విద్యార్థులకు అందజేసి వారికి దాని ఆవశ్యకతను వివరించాలన్నారు. మండలంలో నూరు శాతం ఓటింగ్ జరిగేలా చూడాలన్నారు. అదే విధంగా ప్రస్తుత వేసవి కాలంలో గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తూ ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా కూలీలకు వంద రోజులు పని కల్పించే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని కోరారు. జాబ్‌కార్డులకు ఆధార్ సీడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఓటరు సంకల్ప పత్రాలను అధికారులతో కలిసి డిఆర్డిఓ ఆవిష్కరించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపిడిఓ వీరస్వామి, తహసిల్దార్ శ్వేత, ఎంపిఓ చంద్రమోహన్, ఎపిఓ బన్సిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో మహిళా దినోత్సవం

*గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త*

అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో బుధవారం మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా దినోత్సవంపై అవగాహన కలిగించారు. ఈమేరకు గూడూరు బాలికల ఉన్నత పాఠశాలలో, మండలంలోని పొనుగోడు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, పిల్లలతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళల హక్కుల పట్ల ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల హెచ్ఎంలు సుజాత, రజిత, కోఆర్డినేటర్ చైతన్య, గూడూరు, పొనుగోడు గ్రామపంచాయతీల పరిధిలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.




# మహిళల హక్కులు హరిస్తున్న బిజెపి పాలకులు

*కేసముద్రం, మార్చి 6, ప్రభాతవార్త*

దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై విచ్చలవిడిగా దాడులు జరుగుతున్నాయని, దీనికి కేంద్రంలోని బిజెపి పాలకులే బాధ్యత వహించాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు శివారపు శారద అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో బుధవారం 114వ పోరాట దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ ప్రపంచ మహిళల పోరాట దీక్షతో రాజ్యాంగం కల్పించిన హక్కుల రక్షణకు, బిజెపి ప్రభుత్వంలో మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని, జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు ప్రకారం ఉద్యమించాలని కోరారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 7న నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోతుర్క రాధమ్మ, జాటోతు మంజుల, గుగులోతు తార, బోడ తార, సాంబలక్ష్మి, నీల, రజిత, కమిలి, లలిత, సుమతి, సోనా, రంగమ్మ, రాధిక, కౌసల్య పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణ చేస్తే కఠిన చర్యలు

## -చిన్నగూడూరు ఎస్సై ఝాన్సీ

*చిన్నగూడూరు,మార్చి6,ప్రభాతవార్త*

ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చిన్నగూడూరు ఎస్సై ఝాన్సీ అన్నారు. బుధవారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. అక్రమ వ్యాపారాలు చేసేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉరివేసుకుని మహిళ ఆత్మహత్య

*రఘునాథపల్లి, మార్చి6 ప్రభాతవార్త :*



ఉరివేసుకుని ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన యామంకి సుధాకర్ భార్య రాధిక(33) గృహిణిగా జీవనం సాగిస్తుందని, ఇదే క్రమంలో మృతురాలు బుధవారం ఉదయం బచ్చన్నపేటలో ఉన్న తన అన్న పోచంపల్లి శ్రీనివాస్‌కు ఫోన్‌చేసి ఇంటిపక్కన ఉన్న ఉమేష్ చెల్లెలు కలలో వచ్చి నీవుకూడా నాదగ్గరికి రమ్మని చెప్పిందని, దీంతో తనకు భయం వేస్తుందని చెప్పి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. మృతురాలు అన్న శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. మృతురాలు రాధికకు భర్త సుధాకర్, కుమారుడు చరణ్, కుమార్తె భూమిక ఉన్నారు.


**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e- tendering for purchase of Dhaincha, Sunhemp, Black Gram PU 31/VBN 8/ T 9, Green Gram IPM 2-14 and Paddy BPT 5204 & RNR 15048 Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded **from website https://indiaseeds.enivida.com from 07.03.2024, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 01.04.2024 till 14.00 hrs. and the date of opening technical bid is 01.04.2024 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

**No. 1(23)/Mktg/NSC-HYD/2023-24/** (A BRITTO)
**Date: 06.03.2024** REGIONAL MANAGER

# నేషనల్ సేవరత్న అవార్డు గ్రహీతకు సన్మానం

**-పాల్గొన్న బిసీ, యాదవ సంఘం నాయకులు**

మల్హర్‌రావు, మార్చి 6, ప్రభాతవార్త

ఇటీవల జాతీయ సేవా రత్న అవార్డు పొందిన ఆత్మకూరి స్వామియాదవ్‌కు బీసీ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కొయ్యూరు ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఘనంగా సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య మాట్లాడారు. మారుమూల ప్రాంతంలో జన్మించిన బీసీ బిడ్డకు నేషనల్ సేవరత్న అవార్డు రావడం హర్షించదగ్గ విషయమని, వారి సేవను గుర్తించినందుకు



బహుజన సాహిత్య జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, తాటికొండ ఐలయ్యలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మునూకనరు కాపు మండల అధ్యక్షులు భద్రపు సమ్మయ్య, బీసీ కుల సంఘం సీనియర్ నాయకులు యాదండ్ల రామన్న, కొడాలి చిన్నమల్లు, బాపు, మల్లేష్, రాజయ్య, గట్టయ్య, మల్లేష్, అడ్డూరి తిరుపతి, సతీష్, రాము, కొమురయ్య, సమ్మయ్య, ఆత్మకూరు కుమార్ యాద్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




కాటారం

కాళేశ్వరం

మల్హర్‌రావు

మహాముత్తారం

## ఇల్లు కాలిన బాధిత కుటుంబానికి చేయూత

చెన్నారావుపేట, మార్చి 6, ప్రభాతవార్త



మండలంలోని లింగగిరి క్రాస్‌రోడ్డులో బాధిత కుటుంబానికి స్థానికులు చేయూతనందించారు. క్రాస్‌రోడ్డుకు చెందిన శివరాత్రి సమ్మయ్యకు చెందిన ఇల్లు విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైన కట్టుబట్టలతో మిగిలారు. ఇందుకు గ్రామస్తులు తమవంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. వారంతా వసూలు చేసిన రూ.11200 వారి కుటుంబానికి అందించి మనోధైర్యం కల్పించారు. సహాయం చేసిన వారిలో చిందం కుమార్, కాట యాకయ్య, సురేష్, పులి రాములు, సదయ్య, బాదావత్ రాములు, కనుకుల రమేష్, కనుకుల శ్రీను, బుద్ది కోటేష్, సారంగం, శ్రీనివాస్, వరమ్మ, శ్రీను తదితరులు ఉన్నారు.

## జీరో పవర్ బిల్లును ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట, మార్చి 6, ప్రభాతవార్త



పాపయ్యపేట గ్రామంలో బుధవారం జీరో పవర్ బిల్లును కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో ప్రయతమ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తామని చెప్పిన ప్రకారంగా బుధవారం పాపయ్యపేట గ్రామంలో జీరో పవర్ బిల్లును గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంచ ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మొగిలి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీని నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు హక్కుల సాధన కోసం శ్రమించాలి

దుగ్గొండి, మార్చి 6, ప్రభాతవార్త

మహిళలు హక్కుల సాధన కోసం నిరంతరం చేయిచేయి కలిపి నిరంతరం శ్రమించాలని ప్రశాంతి మండల సమైక్య అధ్యక్షురాలు లలిత అన్నారు. మండల కేంద్రం సమైక్య భవనంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఏపిఎం రాజ్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు తలుచుకుంటే ఏ పనినైనా అవలీలగా సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రజిత, కోశాధికారి సావిత్రి, సిబిఓ ఆడిటర్ వెంకట్, సిసిలు బాబు, పద్మ, సంధ్యారాణి, అరుణ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గొండి ప్రాథమిక పాఠశాల్లో స్వయంపరిపాలన దినోత్సవం

దుగ్గొండి, మార్చి 6, ప్రభాతవార్త



మండల కేంద్రం ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. బుధవారం పాఠశాల్లో స్వయంపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతి గదిలోకి వెళ్లి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని అబ్బురపర్చారు. ఈ సందర్భంగా ప్రధానోప్యాయులుగా మాన్విక్, ఎంఈవోగా కోల సిద్ధు, ఎంపిఎస్‌గా కోటగిరి చరణ్, పీఈటిగా బొమ్మగాని రామ్‌చరణ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదన్నారు. తరగతి గదిలోకి వెళ్లి తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పడం చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్ కుమార్, రాజమని, కరుణ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

నర్సంపేట(ఖానాపూర్), మార్చి 6, ప్రభాతవార్త



పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులందరూ వంద శాతం ఉత్తీర్ణతను సాధించాలని వరంగల్ జిల్లా జీసీడీఓ ఫ్లోరెన్స్ మేడమ్ అన్నారు. బుధవారం కెజీబివి ఖానాపూర్ పాఠశాలను వరంగల్ జిల్లా జీసీడీఓ ఫ్లోరెన్స్ మేడమ్ సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఇంటర్మీడియట్ మరియు ఎస్ఎస్‌సి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలకు ఏ విధంగా ప్రిపేర్ అవుతున్నారో తెలుసుకున్నారు. మరియు విద్యార్థులకు తగిన సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు బుధవారం అందించే మెనూని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు ఇంటర్మీడియట్ మరియు ఎస్ఎస్‌సి వంద శాతం ఉత్తీర్ణత వచ్చేలా కృషి చేయాలని తగిన సూచనలు ఇచ్చారు. ఎన్రోల్‌మెంట్ వంద శాతం జరిగేలా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పి.మేనక, ఉపాధ్యాయినిలు పి.శిరీష, వి.సుచరిత, కె.మమత, ఏ.శారద, డి.నిర్మల, జీ.అన్నపూర్ణ, ఎల్.మమత రాణిలు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న గడ్చిరోలి ఆర్డీఓ

కాళేశ్వరం, మార్చి 6, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారిని బుధవారం గడ్చిరోలి ఆర్డీఓ ఉదయ్ పాటిల్ దర్శించుకున్నారు. ముందుగా స్వామివారికి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారివెంట సిబ్బంది ధనుంజయ్ ఉన్నారు.

## విద్యుత్ ఘాతుకానికి పాడి గేదే మృతి

కాళేశ్వరం, మార్చి 6, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన నగునూరి నరసమ్మకు సంబంధించిన పాడి గేదే చేనులో మేత మేసే క్రమంలో కరెంట్ మోటర్ వైరు తగిలి మరణించగా సుమారు 60వేల విలువ గల పాడి గేదే మరణాన్ని చూసి కన్నీరు మున్నీరైన నరసమ్మను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక గ్రామస్థులు కోరారు.

## నేటి నుండి ఇసుక లోడింగ్ బంద్

కాళేశ్వరం, మార్చి 6, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా కాళేశ్వరం, పల్గుల, మద్దులపల్లి, కుంట్లం, పరిధిలో నడిచే ఇసుక క్వారీలలో నేటి నుండి 9వ తేదీ వరకు శివరాత్రి జాతరకు తరలి వచ్చే భక్తులకు ఇబ్బంది కల్గకుండా ఉండడానికి మూడు రోజుల పాటు లోడింగ్ నిలిపివేశామని టిఎస్ఎండిసి అధికారులు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మహాముత్తారం, మార్చి 6, ప్రభాతవార్త

మండలంలోని బోర్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గాజరాపల్లిలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వల్లా సమ్మయ్య మృతి చెందగా బుధవారం పెద్దకర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు మృతుని కుటుంబానికి పరామర్శించి ఓదార్చారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శలో తూటి భాస్కర్ రెడ్డి, పక్కల సదవలి, మాలోత్ నవరాం నాయక్, సుదాటి సుగుణాకర్ రావు, ఠాకూర్ రవి, రంగు రవి, జాడి కీర్తిబాయ్, తదితరులు ఉన్నారు.



# ఛలో ఉస్మానియా వాల్ పోస్టర్ ఆవిష్కరణ

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 6 (ప్రభాతవార్త) :*



ఈనెల 7వ తేదీన ఓయూ వేదికగా రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న యూనివర్సిటీ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌ను తక్షణమే రెగ్యులర్ చేయాలని కోరుతూ జరగబోయే ఛలో ఉస్మానియా రాష్ట్రస్థాయి సదస్సు గోడపత్రికను కేయూ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ గత ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేసిందని, అనేక సంవత్సరాలుగా అన్ని అర్హతలు బోధన అనుభవం కలిగిన కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌ను రెగ్యులరైజ్ చేయకుండా విస్మరణకు గురిచేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీలను బలోపేతం చేయడం కోసం కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను రెగ్యులర్ చేయాలని కోరుతూ నేడు ఉస్మానియా యూనివర్సిటీలో టెక్నాలజీ ఆడిటోరియంలో వివిధ రంగాల మేధావులు అయిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ప్రొ.హరగోపాల్, ప్రొ.కోదండరాం, ప్రొ.తుమ్మల పాపిరెడ్డి, ప్రొ.విశ్వేశ్వ రరావు, ప్రొ.రమా మెల్కోట్, బీసీ రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, ప్రణాళికసంఘం వైస్‌చైర్మన్ రెడ్డిని ఇతర ప్రజాప్రతి నిధులను ఆహ్వానించామని, సదస్సును పెద్దఎత్తున పాలొనగని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. డా.ఏ.ఆశీర్వాదం, డా.ఓ.రవీందర్, డా.ఎం.లింగయ్య, డా.బి.సతీష్, డా.లక్ష్మారెడ్డి, డా.నిరంజన్, డా.ఆరూరి సూర్యం, డా.జుల సత్య, డా.చందులాల్, డా.శ్రీనివాస్, డా.శ్రీధర్‌రావు, డా.రాజు, డా.శ్రీలత, డా.రమాదేవి, డా.సరిత, డా.సాధు, రాజేష్ పాల్గొన్నారు.




## వరంగల్‌లో తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు

*ప్రభాతవార్త- కరీమాబాద్*

వరంగల్ బస్టాండ్ అభివృద్ధి పనిలో భాగంగా తాత్కాలిక బస్టాండు నిర్మించడి జరిగింది. సిటి లోకల్ సర్వీసుటు ఇక్కడి నుండే మొదలు ప్రజలకు త్రాగునీటి వసతి, ఫ్యాన్లు అమర్చాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

## మామునూరు నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన తిరుపతి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



మామునూరు డివిజన్ నూతన ఏసీపీగా బి.తిరుపతి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝాను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు.

## లోక్‌అదాలత్‌లో న్యాయసంబంధమైన సమస్యలు పరిష్కరించుకోవాలి

*ప్రభాతవార్త- కరీమాబాద్*

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, పరిధిలో ప్రజలు ఏదైనా కేసులతో బాధపడుతున్న వారు కాని, డ్రంక్ డ్రైవ్‌లో గాని, డ్రైవింగ్ లైసెన్స్ కేసు, మైనర్ డ్రైవింగ్ కేసులలో మీ యొక్క వాహనం సీజ్ చేయబడితే 16-03-2024 శనివారం రోజు వారకు వరంగల్ సెకండ్ కాసల్ కోర్టులో లోక్ అదాలత్ ఉందని, నీపై కాని, మీకు తెలిసిన వాళ్లపై కాని ఏమైనా కేసులు ఉంటే మీరు కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయబడుతుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఉన్న వారు వారి ఆధార్‌కార్డు జిరాక్స్, వేహికిల్ డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లసెన్స్ కేసులు ఉన్న వారు ఆధార్‌కార్డు, మీ సేవలో లైసెన్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న రషీదు తీసుకొని రావాలన్నారు. మైనర్ డ్రైవింగ్ కేసులకు సంబందించిన బర్త్ సర్టిఫికెట్, ఎస్సెస్సీ మెమో తదితర పత్రాలు తీసుకొని రావాలన్నారు. ఈ లోక్ అదాలత్‌లో తక్కువ జరిమానాతో క్లోజ్ చేసుకోవచ్చన్నారు. కాబట్టి ఈ అవకాశన్ని కేస్ ఉన్నటువంటి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నరు.

## ఎంపీడీవోకు ఘన సన్మానం

*భీమదేవరపల్లి (ప్రభాతవార్త):*



భీమదేవరపల్లి ఎంపీడీవో ఎల్.భాస్కర్‌కు ఘనంగా ప్రజాప్రతినిధులు సన్మానించారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి బదిలీపై వెళ్లిన ఎంపీడీవో ఎల్.భాస్కర్‌కు ఎంపీటీసీలు, సర్పంచులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎల్.భాస్కర్ మాట్లాడుతూ.. మండల ప్రజలు, ప్రజాప్రతినిధులైన ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు అధికార సిబ్బంది వీరందరూ సహకారంతో కరోనా కష్టకాలంలో ప్రజలకు సేవ చేసే అదృష్టం దక్కిందని, మండల పరిధిలోని గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, మండలాన్ని విడిచి వెళ్లడం బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు ఎంపీపీ మాట్లాడుతూ.. మంచి మనసున్న మండల ఆఫీసర్ అయిన ఎంపీడీవో, ఎంపీటీసీ సర్పంచ్‌లను సమన్వయపరిచి రామాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, వైస్ ఎంపీపీ ఏజ్రా, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు మండల సురేందర్, కోఆప్షన్ సభ్యుల జిల్లా అధ్యక్షులు షరీఫుద్దీన్, ఆర్‌డబ్ల్యూఎస్ రాజమల్లారెడ్డి, ఎంపీఓ నాగరాజు, ఏఈ సంతోష్, ఏబీఎం దేవేందర్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి దేశానికి రూపురేఖలు మార్చేది మీరే

### -కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 6 (ప్రభాతవార్త) :*




రేపటి దేశం యొక్కరూపు రేఖలు మార్చేది మీరే అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సదానందం అధ్యక్షతన నిర్వహించిన రూబీ జెస్ట్-2024(టెక్నికల్ ఫెస్ట్)ను ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఇంజనీరింగ్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు పోవాలని, కేవలం తరగతి గది ప్రయోగశాలకు మాత్రమే పరిమితం కాకుండా సమాజాన్ని అధ్యయనం చేయాలని సమాజ అవసరాలకు అనుగుణంగా ఇంజనీరింగ్ ఆవిష్కరణలు ఉండాలన్నారు. గౌరవ అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి మాట్లాడుతూ మారుతున్న కృత్రిమ మేధాయుగంలో అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సదానందం తన ప్రారంభ ఉపన్యాసంలో తెలంగాణ రాష్ట్రంలో ఏకైక యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల అని, 2013నుంచి ఇంజనీరింగ్ విద్యను అందిస్తున్నట్లు 95శాతం ప్రాంగణ నియామకాలు పొందారని తెలిపారు. బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు నీటి సరఫరా బంద్

*వరంగల్ కార్పోరేషన్, మార్చి 6 (ప్రభాతవార్త) :*

వరంగల్ పరిధి దేశాయిపేట లేబర్ అడ్డావద్ద లీకేజీలకు మరమ్మతు పనులు కొనసాగుతున్నందున నేడు (గురువారం) ఒకరోజు వరంగల్ పరిధిలోని పలుప్రాంతాలలో నీటి సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలని బల్దియా ఈఈ శ్రీరామోజు శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరంగల్ పరిధిలోని ప్రాంతాలైన దేశాయిపేట, పోచమ్మమైదాన్, ఆటోనగర్, కొత్తవాడ, ఎల్‌బీనగర్, చార్‌బౌలి, మట్టేవాడ, కాశిబుగ్గ, జీఆర్‌గుట్ట, లేబర్‌కాలనీ, క్రిస్టియన్‌కాలనీ, ఎస్ఆర్ టీ, అబ్బనికుంట, హంటర్‌రోడ్డు ప్రాంతంలో కొంత ఏరియాలో నీటి సరఫరా ఉండదని, ఆయా ప్రాంత వాసులు సహకరించాలని కోరారు.

## మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 6 (ప్రభాతవార్త) :*

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని విశ్రాంత పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ ఆచార్యులు ఆచార్య వి.శోభ అన్నారు. విశ్వవిద్యాలయ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో నిర్వహించిన ముందస్తు మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని విమెన్ స్టేటస్ ఇన్‌ది కాంటెంపరరీ సొసైటీ అనే అంశంపై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. మహిళా సాధికారత విద్యవల్ల అక్షరాస్యత వల్ల ఆర్థిక పరిపుష్టి వల్ల సాధ్యం అన్నారు. నేటి మహిళలు అన్నిరంగాల్లో ముందుంటున్నారని అన్నారు. పితృ స్వామ్య వ్యవస్థలో మహిళలు పీడనకు గురవుతున్నారన్నారు. పురుషులందరూ మహిళా అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు ఆచార్య టి.యాదగిరిరావు, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డా.ఆకుతోట శ్రీనివాస్, డా.ఉమాశంకర్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి మోడి పాలనలో సామాజిక అణిచివేత

### తెలంగాణ అన్ని పార్లమెంట్ స్థానాలో బిఎల్ఎఫ్ పోటీ

### బీఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్లా సూర్యప్రకాష్

*ప్రభాతవార్త- బాలసముద్రం:*




కేంద్రంలో బిజెపి మోడి పాలనలో సామాజిక న్యాయం కొరవడి అగ్రవరణాల ఆధిపత్యం కొనసాగుతున్నదని లెఫ్ట్‌ఫ్రంట్(బిఎల్ఎఫ్) రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాష్ అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలోని అన్ని పార్లమెంట్ స్థానాల్లో బిఎల్ఎఫ్ అభ్యర్థులను పోటీలో నిలబెడుతున్నట్లు తెలిపారు. బుధవారం బహుజన లెఫ్ట్‌ఫ్రంట్(బిఎల్ఎఫ్) వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నర్ర ప్రతాప్ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్‌లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నల్ల సూర్యప్రకాష్ మాట్లాడుతూ నాటికి 93 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చట్టసభలలో సంపదలో వాటా కల్పించకుండా అణచివేస్తూ సామాజిక తరగతులను మూఢత్వంలోకి నెట్టి తమ అధికార పబ్బాన్ని గుడపుతూ అవినీతిని పెంచి పోషిస్తున్నారని ప్రశంచే గొంతులను నిర్దాక్షిణ్యంగా నిర్బంధం ప్రయోగించి అంచణవేస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో సామాజిక తరగతులకు అధికారం దక్కే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన వ్యతిరేక మనువాద బిజెపి మోడి పాలనకు ముగింపు పలకాలని, అలాగే అవినీతి అవకాశవాద రాజకీయ అభ్యర్థులను ఓడించాలని ఆ దిశలో బిఎల్ఎఫ్ బలపరిచే అభ్యర్థులను ఆదరించి పార్లమెంట్‌కు పంపాలని కోరారు. ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని, కేంద్ర కమిటి సభ్యులు గోనె కుమారస్వామి, వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి, బిఎల్ఎఫన రాష్ట్ర కమిటీ సభ్యులు మారోజు సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా హన్మకొండ నుండి రామప్పకు ప్రత్యేక బస్సులు

### -టిఎస్ఆర్‌టిసి వరంగల్ టు డిపో మేనేజర్ జి.సురేష్

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హనుమకొండ బస్టాండ్ నుండి రామప్పకు ప్రతి అర్ధగంటకు ఒక బస్సు అలాగే ములుగు నుండి రామప్పకు ప్రతి పావు గంటలకు ఒక బస్సు నడుపబడుతుందని డిపో మేనేజర్ జి.సురేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హనుమకొండ నుండి రామప్పకు ఎక్స్‌ప్రెస్ బస్ చార్జి పెద్దలకు రూ.100, పిల్లలకు 60 రూ. పల్లె వెలుగు బస్ చార్జి హనుమకొండ నుండి రామప్పకు పెద్దలకు రూ.80, పిల్లలకు రూ.40 రూపాయలు, అలాగే ములుగు నుండి రామప్పకు బస్సు చార్జీ పెద్దలకు రూ.40 రూపాయలు, పిల్లలకు 30 రూపాయలు ఉంటుందని లై వెలుగు ములుగు నుండి పెద్దలకు రూ.30 రూపాయలు పిల్లలకు రూ.20 ఉంటుందని వరంగల్ టు డిపో మేనేజర్ జి.సురేష్ఒ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ములుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి



**ములుగు, మార్చి 6, ప్రభాతవార్త :**
ములుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామంలోని ఎం.ఆర్ ఫంక్షన్ హాలులో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శభరీష్, ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రామిశ్రాతో కలిసి మంత్రి దనసరి అనసూయ (సీతక్క) నియోజకవర్గ అభివృద్ధికి కార్యక్రమ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని శాశ్వత అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ముఖ్యంగా ములుగు నియోజకవర్గంలో విధులు నిర్వర్తించే ప్రతి ఉద్యోగి ప్రజల జీవన ప్రమాణాలు అభివృద్ధి చెందేలా చూడాలని జీతం కోసం పని చేయకుండా ప్రజల కోసం పనిచేస్తే ప్రజలు కలకాలం అధికారులను గుర్తుపెట్టుకుంటారని తెలిపారు. ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే అధికారులందరూ ఒక జట్టుగా ఏర్పడి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సీతక్క ఆదేశించారు. గ్రామాలలో చిన్న చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి వాటి ద్వారా స్థానిక యువతకు మహిళలకు ఉపాధి కల్పించే విధంగా ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. గ్రామాలలో అధికారుల తీరు గ్రామాలకు వన్నె తెచ్చేలా ఉండాలని, అటవీశాఖ అధికారులు ముఖ్యంగా అడవుల వల్ల ప్రజలకు ఎలాంటి లాభాలు కలుగుతాయో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం కోసం జిల్లా అధికారులు తప్పని సరిగా ఫీల్డ్ విజిట్ చేయాలని, దాని ద్వారా గ్రామాల సమస్యలపై అధికారులకు సరైన అవగాహన వస్తుందని అధికారులందరూ ఒకే లక్ష్యంతో పనిలో పోటిపడి పనిచేయాలని అన్నారు. నియోజకవర్గంలో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఉన్న పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామాలలో సిసి రోడ్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని, డిఆర్‌డిఓ ద్వారా మహిళా సంఘాల సభ్యులకు రుణాలు అందించాలని స్వయం సహాయక మహిళా సంఘాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ములుగు జిల్లాలో ప్రజావాణిలో ఎక్కువగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్న నేపథ్యంలో ధరణి గైడ్ లైన్స్ ప్రకారం భూ సమస్యలకు పరిష్కారం చూపాలని, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల నూతన భవన నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

వచ్చే విద్యా సంవత్సరం లోపు నూతన భవనాలు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని నూతన విద్యా సంవత్సరంలో ప్రాథమిక పాఠశాలల ఆవరణలోనే అంగన్‌వాడీ కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తూ నర్సరీ తరగతులను కూడా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. 40 పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ప్రారంభించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని విద్యార్థులు దేశానికి మానవ వనరులు కాబట్టి పాఠశాలలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి తెలిపారు. మేడారం స్తూపం ప్రాంతంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ములుగు ఏరియా ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరత ఉందని వాటికి సంబంధించిన ప్రతిపాదనలను కూడా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లా కేంద్రంలో నూతనంగా ప్రారంభం కానున్న వైద్య కళాశాలకు ప్రిన్సిపాల్ ను నియమించే విధంగా చూస్తామని తెలిపారు. గిరిజనులకు ఐడిడిఏలో అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని నూతన ఐటిడిఏ భవనం కోసం కూడా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి సీతక్క అన్నారు. ఏఎన్ఎం, జూనియర్ లెక్చరర్స్ జీతాలు కొంతకాలంగా పెండింగ్ లో ఉన్నాయని త్వరలోనే జీతాలు చెల్లించే విధంగా చూస్తానని, త్వరలోనే ఐటిడిఏ అధికారులతో పూర్తి స్థాయి రివ్యూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ములుగు నియోజకవర్గ అభివృద్ధి పనుల రూపకల్పన సిద్ధం చేయాలని మంజూరు చేసిన పనులు వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వం నియోజకవర్గం అభివృద్ధి కోసం 10 కోట్ల రూపాయలు నిధులను కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. మేడారం ప్రాంతంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు జరగాలని ముఖ్యంగా వరదల సమయంలో ధ్వంసం అయిన కొండాయి వంతెన కోసం ప్రభుత్వం శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచించి 9 కోట్ల రూపాయలతో నూతన వంతెన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ మేడారం జాతర విజయవంతం చేయడంలో ఉద్యోగుల పాత్ర చాలా కీలకంగా ఉందని ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లాలో యువత మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని మత్తు పదార్థాలు లేని జిల్లాగా రూపొందించడం లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిస అయినవారి కోసం ములుగు జిల్లా కేంద్రంలో రిహాబిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, మహబూబాబాద్ అదనపు కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, ములుగు అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ఏటూరునాగారం అదనపు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, డిఆర్‌డిఓ శ్రీనివాస్ కుమార్, ములుగు, భూపాలపల్లి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.






## బహుజన్ సమాజ్ వాదీ పార్టీకి మంచి రోజుల

### బిఆర్ఎస్‌తో బిఎస్పీ పొత్తును స్వాగతిస్తున్నాం
### తమిళనాడు సిఎం స్టాలిన్ సైతం స్వాగతించారు
### భారత దేశమంత ప్రజల్లో ఆలోచన మొదలైంది
### బిఎస్‌పి ములుగు నియోజకవర్గ ఇంచార్జీ భూక్య జంపన్న



**ములుగు, మార్చి 6, ప్రభాతవార్త :**
తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకోవడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు బిఎస్‌పి ములుగు నియోజకవర్గ ఇంచార్జీ భూక్య జంపన్న తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిఎస్‌పి ఇండియా కూటమితో పొత్తులేదని, ఎన్డీయేతో పొత్తు లేదని, ఎవరితో కూడా అలవెన్స్ లేదని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాయావతి ఆదేశాల మేరకు ప్రాంతీయ పార్టీలతోనే పొత్తు పెట్టుకోవచ్చునని బిఆర్ఎస్‌తో పొత్తుపెట్టుకున్నామని ఆయన తెలిపారు. కాన్సీరాం చెప్పినట్లుగా నా గమ్యాన్ని నేను చేరుకోవడానికి నాకు ఏది ఎదురొస్తే దాన్ని ఎక్కిపోతా అది ఏదైనా కావచ్చునని బహుజన రాజ్యం కోసం అది గుర్రమైన కావచ్చు, కారు అయినా కావచ్చు, ఏనుగు అయినా కావచ్చునని అన్నారని జంపన్న ఈ సందర్భంగా గుర్తు చేశారు. బహుజన రాజ్యాధికారం లక్ష్యం అదేవిధంగా అందరికీ సహకారం కూడా అందిస్తామని పేర్కొన్నారు. నేడు భారతదేశం మొత్తం ఆర్ఎస్‌పీ గురించి మాట్లాడటం బీఎస్పీ గురించి ఆలోచించడం మొదలు పెట్టిందని, ఇదే విజయానికి తొలిమెట్టు అని, అదే విధంగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా తన స్పందనను తెలిపి స్వాగతించాడని భూక్య జంపన్న తెలిపారు. ఇది రాజకీయంగా ఒక ఎత్తుగ మాత్రమేనని, ఇది ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ వ్యూహమని, బిఎస్‌పి, బిఆర్ఎస్ కలయిక వలన చాలా మంది పేదలకు లబ్ది చేకూరుతుందని జంపన్న తెలిపారు.

## మార్చి 13 నుండి 16 వరకు

### గుట్టమీది ముసలయ్య జాతర
### జాతరను విజయవంతం చేయాలి
### జాతర పూజారి తవిటి నారాయణ



**ములుగు, మార్చి 6, ప్రభాతవార్త :**
ములుగు మండలం రాయినిగూడెం గ్రామంలో ఈ నెల 13 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు గుట్టమీది ముసలయ్య జాతర జరుగుతుందని జాతర పూజారి తవిటి నారాయణ తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ జాతరకు ములుగు జిల్లాతో పాటు ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల నుండి భక్తులు వస్తుంటారని తెలిపారు. ఈ నెల 13 న బుధవారం రోజున గుడి మెలుగుట, గురువారం వనదేవత వచ్చుట, శుక్రవారం రోజున మొక్కులు చెల్లించుట శనివారం రోజున లక్నవరం కిలాయి గుట్టకు వన ప్రవేశం చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డె తవిటి పుష్పనీల, తవిటి చిన్న సమ్మయ్య, తలపతి పూజారి, తవిటి రామస్వామి, తవిటి పాపయ్య, తవిటి బుచ్చి రాములు గుట్టమీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సాధికారత కోసం మోడీ సంక్షేమ ఫథకాలు

### బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం
### మహా శివరాత్రి జాగరణ కరపత్రం ఆవిష్కరించిన బిజెపి

**ములుగు, మార్చి 6, ప్రభాతవార్త :**
మహిళల సాధికారత కోసం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో పద్మశాలీ భవన్‌లో బిజెపి మండల అధ్యక్షులు గాదం కుమార్ అధ్యక్షతన బుధవారం బిజెపి ములుగు జిల్లా ఆధ్వర్యంలో నారీ శక్తివంతం అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా శక్తివందన్ అభినందన్ లో ప్రధాన మంత్రి ప్రసంగాన్ని లైవ్‌లో ఎల్ఈడి ద్వారా వీక్షించేలా ఏర్పాట్లు చేయగా మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా సుపరిపాలన లో మహిళలకు ఎన్నో వడ్డీలేని రుణాలు అందించి ఆదుకున్నారని తెలిపారు. మోడీ పాలనలో మహిళలకు ఉజ్వల గ్యాస్, జన్ జన్ ధన్ అకౌంట్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఎంఎస్ఎంఈ ద్వారా రుణాలు, ముద్ర యోజన ద్వారా వీధి వ్యాపారులకు రుణాలు అందించారని అన్నారు. రాబోయే రోజుల్లో మహిళా సంఘాలకు, రైతులకు ఉపయోగపడే విధంగా జోన్‌ల వారిగా శిక్షణ ఇచ్చి ఆర్థికంగా ఆదుకునే గొప్ప కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అయోధ్యలో రామ మందిరం నిర్మించి మనకు బాలచంద్రుడి దర్శణ భాగ్యం కల్పించిన మోడీకి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నరేంద్రమోడీని ఆశీర్వదించాలని బలరాం కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు ప్రభారి నరోత్తం రెడ్డి, మహిళామోర్చ అధ్యక్షులు చందా జ్యోతి, గుగులోతు స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్ లాల్, జిల్లా కార్యదర్శి శ్రీమంతుడు రవీంద్రాచారి, కిసాన్ మోర్చా అధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు, చల్లూరి మహేందర్, రవి రెడ్డి, మండల అధ్యక్షులు మద్దినేని తేజరాజు, జాడీ వెంకటేష్, పైడాకుల మల్లేశ్, రాజశేఖర్, హేమాద్రి, అల్లె శోభన్, వివిధ మహిళా సంఘాల అధ్యక్షులు, మహిళలు ప్రత్యేక ప్రసారాన్ని తిలకించారు.



### శివరాత్రి జాగరణ ఉత్సవ కరపత్రం ఆవిష్కరణ...

మహా శివరాత్రి జాగరణ ఉత్సవ కరపత్రాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో బుధవారం శివాలయంలో ఆవిష్కరించారు. జాగరణ పురస్కరించుకొని విద్యార్థులచే నృత్యాలు, పెండ్యాల జయశ్రీ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన రామకృష్ణ భజన మండలి వారిచే భజన సముద్రాల విక్రం హైదరాబాద్ బృందం చే మిమిక్రీ ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు

## కండువాలు కప్పి ఆహ్వానించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి

నడికూడ,ప్రభాతవార్త:

హన్మకొండ జిల్లా నడకూడ మండలంలో వివిధ గ్రామాల ఇతర పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.నడికూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చేరికల సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి,టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య,పలువురు ముఖ్య నాయకులు హాజరయి మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ నీళ్ళు,నిధులు,నియామకాల ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణ సాదించుకుంటే తెలంగాణలో కేసీఆర్ కుటుంబమే వాటిని దోచుకుతిన్నదని విమర్శించారు.10 సంవత్సరాల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన 6 గ్యారంటీ హామీలు అమలు చేయడం జరుగుతుందన్నారు.35 వేల ఉద్యోగాలు నియమించడం జరిగిందన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సంవత్సర కాలంలోగా 2 లక్షల రైతు రుణ మాఫీ చేయడం జరుగుతుందన్నారు.

ఉద్యోగస్తులకు జీతాలు నెల మొదటి,రెండవ తారీకునే ఇవ్వడం జరుగుతుందన్నారు.పరకాలలో నా యొక్క గెలుపు కార్యకర్తల గెలుపని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా పార్లమెంట్ సభ్యులను గెలిపించుకునే భాధ్యత కూడా మనదేనని అధిక మెజారిటితో కాంగ్రెస్ సభ్యున్ని గెలిపించుకోవాలని కార్యకర్తలను కోరారు.పార్టీలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు పార్టీలో ఫస్ట్ ప్రియారిటీ ఉంటుందని అన్నారు.అంతే కాకుండా ఎన్నికల ముందు పార్టీలోకి వచ్చిన వారికి సెకండ్ ప్రియారిటీ,కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి మూడవ ప్రియారిటి ఉంటుందని,అలాగే పర్సనల్ పనుల విషయంలో కొత్త,పాత లేకుండా అందరు సమానమేనని స్పష్టం చేశారు.ఇది అందరూ గమనించాలని కోరారు.అనంతరం వివిధ గ్రామాల నుండి కొత్తగా పార్టీలో చేరే వారికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# పరకాల పట్టణ బిజెపి అధ్యక్షుడిగా మార్త భిక్షపతి



పరకాల, మార్చి 6, ప్రభాతవార్త

పరకాల పట్టణ బిజెపి అధ్యక్షునిగా మార్త భిక్షపతి మరోమారు జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ పట్టణ అధ్యక్షులుగా నియమించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి మాట్లాడుతూ 1978 నుంచి జనసంగ్,బిజెపిలో పనిచేస్తున్నాన్ని గత మున్సిపల్ ఎన్నికల్లో క్రియాశీలకంగా పనిచేసే నాలుగు మున్సిపాలిటీకౌన్సిలర్ గెలిచేందుకు తన వంతుగా కృషి చేశానని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికలలో సైతం పరకాల పట్టణ బిజెపి కార్యకర్తలను తీసుకొచ్చి మెజార్టీ సాధించేందుకు కృషి చేశానని అన్నారు.తనకు మరో మారు పట్టణ అధ్యక్ష పదవి వచ్చేందుకు కృషి చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, పరకాల ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, బిజెపి కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయచందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురుప్రసాద్, గుజ్జ సత్యనారాయణ రావు, దేవునూరి మెగనాత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్, కొండి జితేందర్ రెడ్డి, ఎర్రం రామన్న, లో పట్టణ ప్రజాప్రతినిధులు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారిలకు తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన బిజెపి అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు.బిజెపి ప్రతిష్ఠతకు తన వంతుగా కృషి చేస్తానని బిజెపి కార్యకర్తలను అందరితో కలిసికట్టుగా ఉండి ప్రతిష్టకు కృషి చేస్తానని తెలిపారు.

# ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్





ఖమ్మం,విద్యావిభాగం,మార్చి6, ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని కలెక్టర్ వి.పి.గౌతమ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఖమ్మంనగరం ఎన్ఎస్‌పి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో ఎంత మందివిద్యార్థులను కేటాయించినది హాజరైన విద్యార్థుల వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థుల హాల్‌టికెట్‌తో పోల్చి చూశారు. వేసవి దృష్ట్యా త్రాగునీరు,విద్యుత్ నిరంతరాయంగా ఉండేలా చూడాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్,ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.చీఫ్ సూపరింటెండెంట్‌తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా నిర్వహణ విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి లోనికి అనుమతించాలని, సెల్‌ఫోన్‌ను అనుమతించకూడదని కలెక్టర్ భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్, అధికారులు ఉన్నారు.

# ఆస్తిపన్ను చెల్లింపులో 90శాతం వడ్డీమాఫీ

## ఈ నెల 31 వరకు పన్ను బకాయిలు చెల్లించే అవకాశం

పరకాల, మార్చి 6, ప్రభాతవార్త



ఆస్తిపన్ను చెల్లింపులో 90శాతం వడ్డీ మాఫీతో పన్ను చెల్లించే అకాశం కల్పించినట్లు పరకాల మున్సిపల్ కమిషనర్ నర్సింహా తెలిపారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పరకాల పురపాలక సంఘం పరిధిలోని ప్రజలకు ఆస్తిపన్ను చెల్లింపులో 90శాతం వడ్డీ మాఫీతో మిగతా 10శాతం,పన్ను బకాయిలు చెల్లించే అవకాశం కల్పించడం జరుగుతుందని చెప్పారు.(ఓటీఎస్) వన్ టైమ్ స్కీమ్ జీఓ ఆర్టీ నెం 101 ప్రకారము 2022-23 వరకు ఉన్న ఆస్తి పన్ను బకాయిలపై 90శాతం వడ్డీ మాఫీతో మిగతా 10 కలుపుకోని బకాయిలు చెల్లించగలరని కమిషనర్ సూచించారు.ఇట్టి స్కీమ్ చివరి తేదీ ఈ నెల 31 వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు.పన్నులు తీసుకోవడానికి మున్సిపల్ కార్యాలయంలో, మీసేవ కేంద్రాలలో, బిల్ కలెక్టర్‌లకు చెల్లించవచ్చని చెప్పారు.పుర ప్రజలు మీ ఆస్తి పన్నుల విషయమై ఏవైనా ఆక్షేపణలు ఉన్నచో మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి సేవలు పొందగలరని కోరారు.మున్సిపల్ పట్టణ ప్రజలు ఇట్టి సదా అవకాశాన్ని వినియోగించుకోగలరని కమీషనర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రచారాస్త్రంగా ఎల్ఆర్ఎస్

## జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేసిన బీఆర్ఎస్

## వైరా మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో రగడ

ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:

ఎల్ఆర్ఎస్‌ను బిఆర్ఎస్ త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రచా స్త్రంగా ఉపయోగించుకునేందుకు వ్యూహారచన చేసినట్లు కనిపిస్తోంది. ఎల్ఆర్ఎస్‌ను ఎత్తివేయాలని లేదా ఉచితంగా ల్యాండ్ రెగ్యులరైజేషన్ చేయాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది.బుధవారం ఖమ్మంజిల్లాలోని మూడు మున్సిపాలిటీ కార్యాలయాల వద్ద ఆ పార్టీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించారు."మళ్లీ ఎల్ఆర్ఎస్ గొడవ" శీర్షికతో వార్త దినపత్రికలో ప్రత్యేక కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే.ఎల్ఆర్ఎస్ పై కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండగా ఏ విధమైన డిమాండ్ చేసిందో ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ అదే డిమాండ్‌ను చేస్తోంది. అయితే బిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్రింద ఖమ్మం కార్పొరేషన్‌తో సహా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వందల కోట్లు వసూలు చేసింది.కాగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌ను ఎత్తివేయాలని లేకుంటే ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను చేయాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలోని సత్తుపల్లి,మధిర, మున్సిపాలిటీల ఎదుట బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేసి కమీషనర్లకు వినతి పత్రాలు సమర్పించినారు. ఇదిలా ఉంటే వైరామున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్ పన్నుల పెంపు ధరలపై సభ్యులు సమావేశంలో ఆందో ళనకు దిగారు.ప్రధానంగా ఎల్ఆర్ఎస్‌ను ఎత్తివే యాలని డిమాండ్ చేస్తూ వైరా మున్సిపల్ బడ్జె ట్ సమావేశాన్ని బాయ్‌కాట్ చేసే ప్రయత్నం చేశారు. స్థానిక శాసన సభ్యులు సమావేశానికి హాజరుకాకపోవడంపై కూడా విపక్ష సభ్యులు చర్చించారు. కాగా ఎల్ఆర్ఎస్ అంశంపై మున్సి పల్ కమీషనర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తేగా ఆ అంశంపై తర్వాత చర్చించాలని దాని ప్రస్తుతా నికి చర్చించవద్దన్నట్లు తెలిసింది. కమీషనర్ సర్ది చెప్పడంతో సమావేశ బహిష్కరణను విర మించిన బిఆర్ఎస్ సభ్యులు ఎల్ఆర్ఎస్‌ను ఎత్తి వేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.


### -నేటి కేటీఆర్ సమావేశంలో ఆందోళనపై నిర్ణయం

ఎల్ఆర్ఎస్‌పై ఆందోళనలకు బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపు మేరకే బుధవారం ఆందోళన జరిగాయి. అయితే ఆయన నేడు ఖమ్మంనగరంలో పార్లమెంటు స్థాయి ముఖ్యనేతల సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి రెండవసారి టికెట్ పొందిన ఎంపీ నామ నాగేశ్వరరావు కూడా పాల్గొననున్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కేటీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ఎల్ఆర్ఎస్ అంశంపై ఆందోళనలు విస్తృతం చేసే అవకాశం ఉంది. ఇప్పటికీ ఎల్ఆర్ఎస్ ఎత్తివేస్తే మంచిదనే అభిప్రాయాలు ప్రజల్లో వ్యక్తమ వుతున్నాయి. లేదా ఉచితంగా చేస్తే మంచిదనే అభిప్రాయాలున్నాయి. బిఆర్ఎస్ గతంలో డబ్బు వసూలు చేసినప్పటికి ఇప్పుడు ఉచితం చేయాలని డిమాండ్ చేస్తున్నందున వినియోగదారుల అభిప్రాయానికి ఇది అనుగుణంగా ఉంటుంది.అందుకే ఎల్ఆర్ఎస్ అంశంపై బిఆర్ఎస్ ఆందోళనలు విస్తృతం చేస్తే అధికార కాంగ్రెస్‌ను ఎన్నికల సమయంలో ఇరుకున పెట్టొచ్చని బిఆర్ఎస్ ఆందోళనలకు పిలుపునిచ్చినట్లు పరిశీలకులు

# సీఎం సభకు ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వాహన రాకపోకలకు ఆటంకం లేకుండా రహదారులు, భద్రతా పరమైన అంశాలు, వాటిపై పోలీసు అధికారులకు భద్రతపరమైన ఆదేశాలు ఇచ్చారు. హెలిప్యాడ్, సభాస్థలి ఏర్పాటు విషయమై అధికారులకు, స్థానిక నాయకులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డీఎస్పీ, సీఐలు, ఎస్సైలు, మాజీ సొసైటీ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బాదం రమేష్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతంశెట్టి వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# నూతన కిసాన్ అగ్రిమార్ట్ ప్రారంభం

మహబూబాబాద్,మార్చి6,ప్రభాతవార్త

మున్సిపాలిటి కేంద్రం పరిధిలో స్థానిక పత్తిపాక రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కిసాన్ అగ్రిమార్ట్‌ను మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ దంపతులు బుధవారం





ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా అందుబాటులో నాణ్యమైన వ్యవసాయ పరిక రాలు, అన్ని రకాల సీడ్స్ కిసాన్ అగ్రి మార్ట్‌లు అందుబాటులో ఉంటాయని ఈ సంద ర్భంగా మార్ట్ యజమాని చిదిరాల జ్ఞానేశ్వర్ తనయుడు సాయి మనీష్‌ను అభినందించారు. రైతులకు అనుకూలంగా ధరలు ఉండడంతో రైతులకు ఎంతగానో ఉపయోగడుతాయన్నారు. ప్రతి ఒక్క వ్యవసాయ పనిముట్టు నాణ్యతతో కూడి నవి మాత్రమే ఉంటాయని జిల్లాలోని రైతు లందరు దీనిని సద్వినియోగం చేసుకో వాలన్నారు. కిసాన్‌అగ్రిమార్ట్ అంచె లంచెలుగా ఎదగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకా ంక్షించారు. అనంతరం చిందిరాల జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ గత 30సంవత్సరాల నుండి స్థానిక బందం రోడ్‌లో లక్ష్మిగణేష్ సీడ్స్ కొనసా గిస్తున్నామని రైతుల మన్న నలు పొంది వారికి అనుగుణంగా సీడ్స్ ఇచ్చి రైతులకు అధిక దిగుబడులు వచ్చే విత్తనాలు విక్రయించి వారి ఆర్థికంగా తోడు న్నామన్నారు. అదేవిధంగా రైతులకు ఎక్కువ సేవలు అందించాలనే ఉద్దే శ్యంతో మరో బ్రాంచ్ నా కుమారునితో కిసాన్ అగ్రిమార్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు ఆధరించా లన్నారు. నా కుమారుడు ఉన్నత చదువులు చదివినా రైతులకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో కిసాన్ అగ్రిమార్ట్ నెలకొల్పడం జరిగింద న్నారు. అనంతరం ఎమ్మెల్యే దంప తులను చిదిరాల జ్ఞానేశ్వర్ దంపతులు శాలు వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా అధ్యక్షుడు విజయసారధి, గుప్తా, వివిధ పార్టీల నాయకులు, వ్యాపారస్థులు, రైతులు పాల్గొన్నారు.

# రైతాంగ ఆర్థిక బలోపేతానికి రైతునేస్తం

మొదటి పేజి తరువాయి :

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నుంచి ప్రారంభించగా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లు గ్రామంలోని రైతువేదికలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులు, రైతులతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభు త్వం ప్రొ.జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుసంధాన కార్యక్రమాన్ని ప్రారం భించిన అనంతరం సమగ్ర వ్యవసాయ విధానంపై వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన రైతునేస్తం కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ప్రసంగి ంచారు. రాష్ట్రంలో ముందస్తుగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున 110 కేంద్రాలలో రైతునేస్తం ప్రారంభించినట్లు తెలియచేస్తూ మొత్తంగా 2601కేంద్రాలలో విస్తరింపచేయనున్నట్లు సీఎం తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం ప్రజలతో సత్సంబధాలు నెలకొల్పుతూ రైతుల ఆర్థిక బలోపేతానికి రైతునేస్తంతో మరింత దగ్గరవుతూ విత్తనాలు, ఎరువులు, మార్కెట్ విధానంపై అవగాహన పరచడం, పంటల మార్పిడి, తక్కువ నీటితో ఎక్కువ లాభాలు గడించే విధంగా 110కేంద్రాలలో ప్రయోగాత్మకంగా ప్రారంభించామన్నారు. రైతునేస్తం కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల



నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సేద్యంలో ఎట్టి పరిస్థితుల్లోను నష్టపోకుండా చర్యలు తీసుకునేందుకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికారులు, శాస్త్రవేత్తల సాంకేతిక సలహాలు పాటించడం వలననే పంట మార్పిడి, స్థిరాదాయ పంటలు చేపట్టడం, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలతో రాణిస్తూ అధిక దిగుబడితోపాటు అధిక ఆదాయంపొందుతూ సాధికారత దిశగా కొనసాగుతున్నట్లు తెలియచేశారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

### -ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్

నర్సింహులపేట,మార్చి6,ప్రభాతవార్త

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని రైతువేధికలో డిజిటల్ సేవలను ప్రారంభించి ముఖ్యమంత్రి ప్రారంభించే రైతునేస్తం కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతాంగ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు సాంకేతిక రంగంలో ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధీనిలో భాగంగానే రైతునేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. గత ప్రభుత్వం మాటలే తప్పా రైతుల సంక్షేమం కోసం చేసింది శూన్యం అన్నారు. రాబోయే సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని రైతులు ఎప పంటలు వేయాలి, ఎలాంటి మందులను పిచికారి చేయాలో అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. తక్కువ



పెట్టుబడితో అధిక లాభాలు వచ్చే పంటలు సాగుచేయడంలో రైతులు దృష్టి సారించి ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి మరియన్, ఏడిఏ శోభన్‌బాబు, ఏవోలు మంజుఖాన్, రామకృష్ణ, గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు కరిష్మా, మౌనిక, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు జిలకర రమేష్, రాజశేఖర్, లింగారెడ్డి సోమిరెడ్డి, చిత్ర సతీష్‌గౌడ్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## వానరానికి అంత్యక్రియలు నిర్వహించిన భక్తుడు

గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త

విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందిన వానరానికి ఓ హనుమాన్ భక్తుడు భక్తి శ్రద్దల మధ్య హిందూ సాంప్రదాయ రీతిలో అంత్యక్రియలు నిర్వహించిన సంఘటన బుధవారం గూడూరులో జరిగింది. గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని విద్యుత్ స్థంభాన్ని ఎక్కిన ఓ కోతి విద్యుద్ఘాతానికి గురై మృతి చెందింది. దీనిని గమనించిన స్థానిక హనుమాన్ భక్త మండలి సభ్యుడు, ఆంజనేయ స్వామి భక్తుడు బల్ను కూరి సంపత్ ఆ వానరాన్ని అక్కడి నుండి తీసి సమీపంలోని మైదానంలో అంత్య క్రియలు నిర్వహించారు. స్వయంగా చితిని పేర్చి వానరం మృతదేహానికి దహన సంస్కారాలు నిర్వహించి తన భక్తిని చాటుకున్నాడు.



## ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

జనగామ టౌన్, మార్చి6 ప్రభాతవార్త :

జనగామ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని, బుధవారం జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 4073మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలి పారు. 18పరీక్షా కేంద్రాలలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ప్రారంభం కాగా, బుధవారం జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా పరీక్షలకు 4073మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 18పరీక్షా కేంద్రాలకు హాజరు కావాల్సిన జనరల్ విద్యా ర్థుల సంఖ్య 2913ఉండగా 2856మంది విద్యార్థులు మాత్రం హాజర య్యారని, 57మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఒకేషనల్ పరీక్షలకు 1352మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1217మంది విద్యా ర్థులు హాజరు కాగా, 135మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు సంబంధించి 4265 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 4073మంది విద్యార్థులు హాజరు కాగా, 192మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 95.50శాతం మంది హాజరైనట్లు తెలిపారు. బుధవారం పరీక్షలకు డీఐఈవో బైరి శ్రీనివాస్ టీఎస్ ఆర్‌జెఏసీ పాలకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల, జఫర్‌గడ్ కళాశాలలను సందర్శించగా, డీఈసీ సభ్యులు కె.ఆంజనేయరాజు టీఎస్‌డబుల్య ఆర్‌జేసీ జనగామలోని ప్రెస్టన్ జూనియర్ కాలేజీ, జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాల, జనగామ గవర్నమెంట్ బాలికల జూనియర్ కాలేజీ, జనగామ ముస్లిం మైనార్టీ స్కూల్, జనగామ ఏబీవీ ఎ అండ్ బి సెంటర్లను సందర్శించారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ సభ్యులు స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, టీఎస్ డబ్ల్యు ఆర్‌జేసీ, మోడల్ జూనియర్ కాలేజీలను సందర్శించారు.

## నేడు ప్రారంభించే వృద్ధాశ్రమాన్ని పరిశీలించిన కలెక్టర్

జనగామ రూరల్, మార్చి6 ప్రభాతవార్త :



జిల్లాలోని పసరమడ్ల రోడ్డులోని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వృద్దాశ్రమాన్ని (రుద్రమదేవి ఓల్డ్ ఏజ్ హోం సొసైటీ) అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా వృద్ధాశ్రమంలో వసతులు, ప్రారంభోత్సవ ఏర్పాట్ల గురించి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడారు. మార్చి 7న తెలంగాణ రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణం, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్‌శాఖ, స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన అభివృది శాఖ మంత్రి సీతక్క, కోమటిరెడ్డి రాజగోపాల్, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషనన చైర్‌పర్సన్ ఈ హోంను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు డిపార్ట్మెంట్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్ విత్ డిసేబులిటీస్, సినియర్ సిటిజన్స్ అండ్ ట్రాన్స్జెండర్స్ కార్యాలయం నుంచి వచ్చిన డైరెక్టర్ శైలజ, ఏడీ రాజేందర్ జిల్లా కలెక్టర్‌తో వృద్ధాప్రమం ఏర్పాట్ల గురించి చర్చించారు. కార్యక్రమంలో డీడబ్ల్యువో జె.జయంతి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మంత్రి సీతక్క పరామర్శ

వెంకటాపూర్, మార్చి 6, ప్రభాతవార్త :



వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన ఎన్ఎస్ యుఐ ములుగు జిల్లా అధ్యక్షులు మామి డిశెట్టి కోటి నానమ్మ కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయ కులు మామిడిశెట్టి స్వామి తల్లి ఇటీవల మరణించగా విషయం తెలుసు కున్న పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి సీతక్క బుధవారం మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్, ములుగు మండల పార్టీ అధ్యక్షులు చాంద్ పాషా, వెంకటాపూర్ వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, బుస్స సాంబయ్య, నల్ల కోటి, జాకీర్, చేరాలు, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ఫీజ్ రద్దుపై రభస

**- అధికారంలోకి రాగానే మాటమార్చిన కాంగ్రెస్ నేతలు**
**- బీఆర్ఎస్ పథకాలనే కాంగ్రెస్ కొనసాగిస్తుంది**
**- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**



*జనగామ టౌన్, మార్చి6 ప్రభాతవార్త :*
ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు చేయడం ద్వారా ప్రజల మీద తీవ్రమైన ఆర్థికభారం మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని, వెంటనే ఎల్ఆర్ఎస్ ఫీజును రద్దుచేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు ఉచితంగా అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ బుధవారం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌వద్ద ప్లకార్డులు పట్టుకుని ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా ధర్నా కార్యక్రమంలో పల్లా రాజేశ్వ ర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేస్తామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పార్టీనేతలు మాట మార్చారని, గతంలో ఎల్ఆర్ఎస్ కోసం తమ ప్రభుత్వం దర ఖాస్తులు ఆహ్వానించింది కేవలం రూ.1వేయితో రిజిష్టర్ చేశామని, ఆ రోజు మమ్ములను తప్పుపడుతు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోర్టుకు వెళ్లారని, ఇప్పటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారని, ఎవరూ ఎల్ఆర్ఎస్ కట్టవద్దని భట్టీ పిలుపు నిచ్చారని, ఉచితంగా భూములను రెగ్యుల రైజ్‌చేస్తామని ఉత్తమ్ చెప్పారని ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి గుర్తుచేశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతీ విషయంపై కాంగ్రెస్ ఆరోపణలు చేసిందని, ఐతే తమ ప్రభుత్వ పథకాలనే ప్రసుత సర్కార్ కొనసాగిస్తుందని, ఇందుకు ఎల్ఆర్ఎస్ పథకమే దీనికి ఉదాహరణ అన్నారు. పేదల నుంచి సొమ్ము దోచుకుంటున్నారని సీతక్క ఆనాడు అన్నారని, ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ఫీజుల వసూళ్లపై భట్టీ, ఉత్తమ్, సీతక్క సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉచితం అని ఇప్పుడు ప్రజల నుంచి రూ.20వేల కోట్లు వసూలు చేయడానికి సిద్ధపడ్డారని, దీనివల్ల 25లోల పైచిలుకు కుటుంబాలకు భారం పడుతుందని, ఒక్కో కుటుంబానికి లక్షరూపాయలు వసూలు చేసి



కాంగ్రెస్ ప్రభుత్వం భారం మోపుతుందన్నారు. మార్చి 31వరకు ఎల్ఆర్ఎస్ కట్టి తీరాలని ప్రజల మెడమీద కత్తిపెట్టారని, ఎల్ఆర్ఎస్ ప్రభుత్వ ఖజానా నింపడానికే అన్నట్లుగా ఉందని విమర్శించారు. ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు.

# మహిళా దినోత్సవం మహిళా ఉద్యోగులకు ఆఫ్‌డే సెలవు ఇవ్వాలి

*వరంగల్ కార్పోరేషన్, మార్చి 6 ప్రభాతవార్త :*
మహిళా దినోత్సవం నాడు మహిళా ఉద్యోగులకు ఆఫ్‌డే సెలవు ఇవ్వాలని ఎచ్ ఓ డా.రాజేశ్ బ్కు వినతిపత్రం అందచేశారు. మహానగర పాలక సంస్థలో మహిళా పారిశుద్య కార్మికులతో పాటు బల్దియా వ్యాప్తంగా అన్ని వింగ్‌లలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు ఈనెల 8వ తేదీన జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఒకపూట సెలవు దినంగా ప్రకటించాలని చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మల్లం రాజేష్‌ను ఓఎస్‌జె ఎసీసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా బల్దియా జేఏసీ నాయకులు పుల్ల రమేష్, జన్ను ప్రకాష్, వెలుపుల ధర్మరాజు, రాజారపు భాస్కర్ మాట్లాడుతూ జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతీ డివిజన్‌లో పారిశుధ్య కార్మికులు ఘనంగా జరుపుకోవాలని, దేశంలో ఎంతోమంది మహిళలు సాహసాలు చేసి అన్నిరంగాల్లో ముందువరుసలో ఉన్నారన్నారు. రాణి రుద్రమదేవి పరిపాలించి నటువంటి కాకతీయుల సామ్రాజ్యంలో మహిళలకు గౌరవం పెరిగిందన్నారు. వరంగల్‌లో మహిళలకు మహానగర పాలక



సంస్థ ఆధ్వర్యంలో జాతీయ మహిళ దినోత్సవ పండుగలను జరుపాలని వరంగల్ జిల్లా కలెక్టర్‌గా ఐఏఎస్ ఒక మహిళ, నగర మేయర్ ఒక మహిళ అలాంటి వరంగల్‌లో రాణి రుద్రమదేవి కాలం నుంచి నేటి వరకు వారు పాలన సాగిస్తున్నారన్నారు.

# కాంగ్రెస్‌లో మానుకోట ఎంపీ సీటు దక్కేది ఎవరికి..

*మొదటి పేజి తరువాయి :*
ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. అందుకు ధీటుగా బీఆర్ఎస్ కూడా కొన్ని స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. అందులో భాగంగా మానుకోట ఎంపీ స్థానాన్ని సిట్టింగ్ ఎంపీ కవితకు ప్రకటించింది.

**కాంగ్రెస్ పార్టీ నుంచి ఆశావాహుల పోటీ ఎక్కువ...**
రాష్ట్రంలో ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అదే ఊపును కొనసాగిస్తోంది. రాష్ట్రంలోని 17 ఎంపీ స్థానాల్లో కనీసం 15 స్థానాలు గెలుచుకోవాలని దృడ సంకల్పంతో ఉంది. అందుకు అనుగుణంగా అభ్యర్థుల ఎంపిక కోసం కట్టు దిట్టమైన కసరత్తు మొదలు పెట్టింది. ప్రతి నియోజకవర్గంలో కనీసం నలుగురు పేర్లను అధిష్టానానికి పంపడానికి చర్యలు చేపడుతోంది. గెలుపు గుర్రాల కోసం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారు.

**పావులు కదుపుతున్న నాయకులు...**
కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ఎంపీ బలరాం నాయక్, మాజీ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ బానోతు మోహన్‌లాల్ పేర్లు వినిపిస్తున్నాయి. గతంలో టీడీపీ నుంచి ఎంపీగా పోటీ చేసిన మోహన్‌లాల్ అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో నర్సంపేట, మహబూబాబాద్ , డోర్నకల్, ఇల్లందు, ములుగు, పినపాక, భద్రాచలం నియోజకవర్గాలు ఎంపీ నియోజకవర్గం పరిధిలోకి వస్తాయి. వీటిలో మహబూబాబాద్, నర్సపేట , డోర్నకల్, ములుగు, ఇల్లందు, భద్రాచలం నియోజకవర్గాల్లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. ఎంపీ స్థానం కూడా గెలుస్తుందనే నమ్మకం ఉండటంతో పోటీ ఎక్కువైంది.

**రమణాబాయి వారసుడిగా మోహన్‌లాల్....**
గిరిజనుల ఎస్టీ జాబితాలో చేర్చడానికి అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి రమణాబాయి ఇందిరాగాంధీ హయాంలో గిరిజనులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అనేక సార్లు తండా నుంచి డిల్లీకి వెళ్లి ఇందిరాగాంధీని ఒప్పించిన రమణాబాబు గిరిజనుల గుండెల్లో నిలిచిపోయింది. ఆమె మనువడిగా ఉన్నత



విద్యను అభ్యసించి ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తూ ఎంపీ స్థానం కోసం రాజీనామా చేసిన మోహన్‌లాల్ మానుకోట టికెట్ కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఉద్యోగ రాజీనామా అనంతరం పలు సామాజిక సేవల్లో చురుకుగా పాల్గొంటూ తనకంటూ ఓ స్థానాన్ని సంపాదించు కున్నాడు. విద్యా ర్థులకు తన సొంత డబ్బుతో వందలాది మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందించడానికి కృషి చేస్తున్నాడు.

**తీవ్రంగా కృషి చేస్తున్న బలరాం నాయక్...**
గతంలో ఎంపీగా, కేంద్ర మంత్రిగా పనిచేసిన బలరాంనాయక్ టికెట్ కోసం తీవ్రంగా పనిచేస్తున్నాడు. ఇటీవల ఎమ్మెల్యే ఎన్నికల్లో టికెట్ కోసం తీవ్రంగా కృషి చేశాడు. తాను కేంద్ర మంత్రిగా పలు అభివృద్ధి పనులు చేశానని, ఎంపీ టికెట్ తనకే వస్తుందన్న నమ్మకంతో తనకు అనుకూల వర్గంతో టికెట్ కోసం పావులు కదుపు తున్నారు. మొత్తానికి మానుకోట ఎంపీ సీటు మహా రసవత్తరంగా కొనసాగుతోంది. ఇద్దరి మధ్య ఉత్కంఠ పోరులో టికెట్ ఎవరికి దక్కుతుందో కొద్ది రోజులు వేచి చూడాలి.





## వరంగల్ వార్త

# గ్రామాల సమగ్ర అభివృద్దే ధ్యేయంగా కృషి

**మండలంలో సిసి రోడ్లకు రూ.3 కోట్లు**



*గూడూరు, ప్రభాతవార్త*
మహబూబాబాద్ నియోజకవర్గంలో గ్రామాల సమగ్ర అభివృద్దే ధ్యేయంగా చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. ఆయన బుధవారం గూడూరు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని తేజావత్‌రాంసింగ్ తండాలో రూ.10 లక్షలతో నూతనంగా మంజూరు చేసిన సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు సిసి రోడ్ల నిర్మాణాల కొరకు రూ.3.30 కోట్లు తన సిడిపి నుండి మంజూరు చేసినట్లు వెల్లడించారు. రోడ్డు నిర్మాణాలలో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా నాణ్యతతో పనులు చేపట్టాలన్నారు. గ్రామాల అభివృద్ధిలో భాగంగా ముందుగా పక్కా రోడ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండలంలోని భూపతిపేట శివారు కొత్తపల్లిలో రెండు రోజల క్రితం నిరుపేద పత్రి వెంకటయ్యకు చెందిన పూరి గుడిసె దగ్ధం కాగా అక్కడికి వెళ్లిన ఎమ్మెల్యే ఇల్లు కోల్పోయిన కుటుంబాన్ని పరామర్శించారు. అగ్నిప్రమాద సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. తొలి విడతలోనే వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా వర్తించే అన్ని పథకాలను అందజేస్తామన్నారు. అదేవిధంగా గాజులగట్టు గ్రామంలో ఇటీవల మృతి చెందిన కళ్లెపు యశోద కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండలానికి, గ్రామాలకు చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# మునిసిపల్ వైస్ చైర్మన్ అరెస్ట్‌కు పోలీసుల యత్నం..!

**- అడ్డుకున్న బీఆర్ఎస్ శ్రేణులు.. ఉత్కంఠ వాతావరణం**
**- వెనుదిరిగిన పోలీసులు.. వెళ్లిపోయిన మాజీ వైస్ చైర్మన్**

*భూపాలపల్లి రూరల్, మార్చి 6 ప్రభాతవార్త:*
భూపాలపల్లి మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు అరెస్ట్‌కు పోలీసులు యత్నించారు. బుధవారం తెల్లవారుజామునే ఆయన ఇంట్లో ఉన్న విషయాన్ని కనుగొన్న పోలీసులు అక్కడకు చేరుకొని అరెస్ట్ చేసే ప్రయత్నం చేశారు. కాగా, పోలీసులు వచ్చే విషయాన్ని కనుగొన్న మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ హరిబాబు ఇంట్లో నుంచి బయటకు రాలేదు. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం వరకు కూడా ఆయన ఇంట్లోనే ఉండిపోయారు. అలాగే, ఇంట్లో నుంచే తనను అక్రమంగా అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారంటూ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. ఈ విడియోను సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు పంపించారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు అక్కడకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంటుందని భావించిన పోలీసులు వెనుదిరిగారు. దీంతో సదరు మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ హరిబాబు తన అనుచరుల సహాయంతో ద్విచక్ర వాహనంతో వెళ్లిపోయారు. హన్మకొండనో హైదరాబాదో వెళ్లినట్లు పట్టణంలో జోరుగా చర్చ సాగింది. మరోవైపు భూ అక్రమణ విషయంలో ఆయనపై నమోదైన కేసులో భాగంగా ఆయన్ను అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించి విఫలమయ్యారనే గుసగుసలు వినిపించాయి. కాగా, గురువారం మునిసిపల్ నూతన వైస్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో అధికార పార్టీ ఆదేశాలతో పోలీసులు తనను అక్రమ అరెస్ట్ చేసేందుకు యత్నించినట్లు హరిబాబు సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. మొత్తంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన ఈ తతంగం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.



జనగామ వార్త



# లౌకికవాద ప్రజాస్వామ్య రక్షణకై పోరాడుదాం

## తెలంగాణ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి



జనగామ టౌన్, మార్చి6 ప్రభాతవార్త : ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో లౌకికవాద ప్రజాస్వామ్య రక్షణకై పోరాడుదాం అని తెలంగాణ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం జనగామలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో సుగుణమ్మ అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహిళా సమాఖ్యరాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి హాజరై మాట్లాడుతూ సమాజంలో పెరిగిపోతున్న హింస, అణచివేత, దోపిడి అత్యాచారాలను పెంచి పోషిస్తున్న సామ్రాజ్యవాద విష సంస్కృతి, మనువాద సాంస్కృతి సనాతన సాంప్రదాయాల ఆచారాల పేరుపై మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని, బీజేపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి మహిళలపై అఘాయిత్యాలకు అంతేలేకుండా పోతుందని, వీటిని అరికట్టడంలో మోడీప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని విమర్శించారు. మహిళలకు పనిగంటల తగ్గింపుకు సమాన పనికి సమాన వేతనం కావాలని, విశ్రాంతి సమయం కావాలని ఓటుహక్కు కావాలని నినదించిన మహిళాలోకానికి ప్రముఖ కార్మిక ఉద్యమ నాయకురాలు క్లార జెట్కిన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటం ప్రపంచ మహిళకు దిక్సూచిగా నిలిచింది ఈ పోరాటాన్ని విజయాన్ని కాంక్షిస్తూ మార్చి 8, 1910న అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా జరుపుకోవాలని కోరారు. నారీ వందనం పేరుతో మహిళా బిల్లును ప్రవేశపెట్టినట్లు ప్రగల్భాలు పలికిన మోడీ అది అమలుకు మాత్రం రెండేళ్ళ పడుతుందని చెప్పడం మహిళలను మోసగించడమేనని ఆరోపించారు. మోడీకి చిత్తశుద్ధి ఉంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లోనే 33శాతం మహిలలకు సీట్లు కేటాయించాలని డిమాండ్‌చేశారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి మాట్లాడుతూదేశ సంపదను అంబానీ సోదరులకు కట్టబెడుతూ నష్టాల పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేశారని, ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న మోడీని గద్దె దిపడానికి మహిళా హక్కుల సాధనకోసం సమ్మక్క సారలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో చింతగిం అరుణ, పండుగ నిర్మల, గూగుల సఖి, పద్మ, తేజ, విజయ, సువర్ణ, వీరమ్మ, మంజుల పాల్గొన్నారు.

# తగ్గుతున్న చెరువులు.. ఆందోళనలో రైతులు





తరిగొప్పుల, మార్చి6 ప్రభాతవార్త : ప్రస్తుతం చెరువులు, కుంటలు అధిక ఎండల తీవ్రతకు తగ్గుముఖం పడుతున్నాయి. ఈ ఏడాది అధికంగా కురిసిన వర్షాలకు చెరువులు, కుంటలు నిండటంతో పంటలు బాగా పండుతాయని, రైతులు యాసంగి వరిపంటలు వేసుకున్నారు. ప్రస్తుతం ఎండలు దంచి కొడుతుండడంతో చెరువులు, కుంటలు తగ్గుముఖం పట్టి సరైన భూగర్భజలం లేక బావులు, బోర్లు తగ్గి పొలాలు ఎండుదశకు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనికి తోడు కొందరు వ్యక్తులు మోటార్లతో అక్రమంగా నీటిని తమ పంట పొలాలకు మరుల్చుకోవడంతో చెరువులు వట్టిపోతున్నాయి. సంబంధిత అధికారులు దీనిని దృష్టిలో పెట్టుకుని నీటిని తోడేసే వారిపై చర్యలు తీసుకుని గోదావరి జలాలతో చెరువులు, కుంటలు నింపి భూగర్భజలం పెరిగేవిధంగా చూడాలని అటు రైతులు, ఇటు గొర్లకాపరులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

రఘునాథపల్లి, మార్చి6 ప్రభాతవార్త : లయన్స్‌క్లబ్ సీనియర్‌నాయకులు శ్యాంశెట్టి శంకరయ్య, కూరెల్లి ఉపేందర్ ఇద్దరి పెళ్లిరోజు వేడుకలను మండలకేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం శంకరయ్య, ఉపేందర్ మాట్లాడుతూ పెళ్లిరోజుతోపాటు పుట్టినరోజు సందర్భంగా ప్రతీ ఒక్కరు పేదలకు ఏదోరూపంలో ఉద్దేశంతో పండ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




# సైబర్ నేరాల నియంత్రణ ఇలా..

## అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఇవ్వద్దు
## బ్యాంక్ అధికారులమని ఫోన్‌చేస్తే స్పందించవద్దు
## పరిచయంలేని వ్యక్తులతో చాటింగ్ ప్రమాదకరం
## జనగామ రూరల్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్




రఘునాథపల్లి, మార్చి6 ప్రభాతవార్త : అంతరాష్ట్ర ముఠాలు బ్యాంకు ఖాతాదారులకు ఫోన్‌చేసి బ్యాంకు మేనేజర్ అని చెప్పి మోసం చేసే ప్రమాదం ఉందని జనగామ రూరల్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. ఈవిషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకు అధికారులమని ఫోన్‌చేసి కొందరు సైబర్‌నేరగాళ్లు అకౌంట్, ఏటీఎం కార్డు వివరాలు అప్‌డేట్ చేస్తున్నామని మోసం చేస్తారన్నారు. వారు అడిగిన విధంగా అకౌంట్‌నెంబర్, ఏటీఎం కార్డునంబర్, సీవీవీ సంఖ్య చెబితే ఖాతాలోని డబ్బులు అన్నీ కాజేస్తారని వివరించారు. ఫోన్‌చేసిన వ్యక్తి డబ్బులు డ్రా చేయడం మొదలు పెట్టగానే సంబంధిత కస్టమర్ ఫోన్‌కు ఓటీపీ నంబర్ మెసేజ్ వస్తుందన్నారు. అప్పుడు బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ వ్యక్తిగత ఓటీపీ నంబర్ చెప్పమని కోరుతాడన్నారు. మోసం అని తెలుసుకోలేక చాలామంది అమాయక ప్రజలు ఓటీపీ నంబర్ చెప్పగానే అకౌంట్‌లోనుంచి డబ్బులు మాయమవుతాయన్నారు. ప్రజలు ఈవిషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

**- బ్యాంకు ఖాతాదారులు చేయాల్సినవి..:**

అపరిచిత వ్యక్తులకు అకౌంట్ నెంబర్ చెప్పవద్దని, బ్యాంక్ మేనేజర్, సిబ్బంది ఫోన్‌చేసి అకౌంట్ నంబర్ వివరాలు అడగరని, కావున ఎవరైనా అలా ఫోన్‌చేస్తే వెంటనే అనుమానించాలన్నారు. వెంటనే బ్యాంకును సంప్రదించాలని, పోలీసులకు సైతం సమాచారం అందించాలన్నారు.

**- సైబర్ నేరాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..:**

వ్యక్తిగత కంప్యూటర్ ల్యాప్‌టాప్‌కు పాస్‌వర్డ్ వాడాలని, ఇంటర్నెట్ ప్రైవసీ గురించి తెలుసుకోవాలని, అనుమానాస్పద ఫోన్ కాల్స్ సందేశాలు మెయిల్స్‌కు వస్తే స్పందించవద్దన్నారు. అదేవిధంగా ఫేస్‌బుక్ అనవసర ఫ్రెండ్ రిక్వెస్ట్‌లకు స్పందించవద్దని, తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయవద్దని, మొబైల్‌కు వచ్చిన ఓటీపీ నంబర్ ఎవరికి చెప్పవద్దని, వ్యక్తిగత సమాచారం సోషల్‌మీడియాలో పెట్టవద్దన్నారు. మీరు ఏటీఎంలో డబ్బులు డ్రా చేస్తున్న సమయంలో మీ పిన్ నంబర్‌ను ఇతరులకు కనిపించకుండా ఎంటర్ చేయాలన్నారు. ఏటీఎం కార్డుతో పాస్‌వర్డ్ ఉంచవద్దన్నారు.

**- చిన్నపిల్లలు సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు..:**

18సంవత్సరాలు నిండని పిల్లలు ఇంటర్నెట్ అధికంగా వాడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలని, అనవసరమైన వెబ్‌సైట్‌లను బ్లాక్‌చేయాలన్నారు. ఆన్‌లైన్‌లో అపరిచిత వ్యక్తులతో మాట్లాడకూడదని తెలిపారు. వాట్సప్‌లో వచ్చిన ఎలాంటి లింకులు కూడా ఓపెన్ చేయకూడదని, అలాచేస్తే సైబర్ నేరగాళ్లు వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి వారి ఫోటోలతో మార్ఫింగ్ చేసి డబ్బులు వసూలు చేస్తారని తెలిపారు.

# వృద్ధులకు ఉచితంగా మందులు పంపిణీచేసిన ఏల సోమసుందర్

దేవరుప్పుల, మార్చి6 ప్రభాతవార్త : దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త, బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్యనాయకుడు ఏల సుందర్ గత నెల 11వ తేదీన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని సీతారాంపురం ప్రేమాసదనం అనాథ వృద్ధాశ్రమంలో నిత్యావసరుకులు, పండ్లు పంపిణీ చేసి అనాథ వృద్ధుల మధ్య తన జన్మదినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఆశ్రమంలో ఉంటున్న అనాథ వృద్ధులకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని ఏల సుందర్‌కు తెలుపగా తన సొంత ఖర్చులతో ప్రతినెలా మందులు పంపిణీ చేస్తానని తన జన్మదినోత్సవం రోజున తెలిపారు. అందులో భాగంగానే బుధవారం ఇచ్చిన మాట ప్రకారం ఏల సుందర్-మంజుల దంపతులు వృద్ధాశ్రమానికి వెళ్లి వృద్ధులకు అవసరమైన మందులను ఉచితంగా అందచేశారు. ఈకార్యక్రమంలో అనాథ వృద్ధులు ఆ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతరవి, సీతారాంపురం గ్రామపార్టీ అధ్యక్షులు బస్వ వెంకన్న, పలుసం నర్సింహా, ఉప్పుల సామ్రాట్, జోగు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పుట్టినరోజు సందర్భంగా అతిథిభోజనం ఏర్పాటు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులకు గ్రామ వాస్తవ్యులు అద్దూరి భూపాల్‌రావు చైతన్య దంపతుల కుమార్తె కుమారి అద్దూరి అశ్రుతరావు జన్మదినం పురస్కరించుకుని విద్యార్థులకు ఉపాధ్యాయులకు చికెన్‌తో అతిథి భోజనం ఏర్పాటుచేశారు. చిన్నారి అశ్రుత జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన అతిథి భోజనానికి ఉపాధ్యాయులు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పెనుగొండ సోమన్న, ఉపాధ్యాయులు కె.మాధురి, కవిత, హేమలత, చిన్నారి అశ్రుతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. గ్రామస్తులు, అద్దూరి భూపాల్‌రావు, చైతన్యను అభినందించారు.



# కొత్త పుంతలు తొక్కుతున్న రియల్ ఎస్టేట్

**-వ్యవసాయ భూములను ప్లాట్లుగా చేస్తున్న రియల్ గ్యాంగులు**

**-ధనర్జాన కోసం కోనుగోలు దారులే టార్గెట్**




నర్సంపేట, మార్చి 6,ప్రభాతవార్త

నర్సంపేట డివిజన్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం కొత్త పుంతలు తొక్కుతుంది.ధనార్జనే ధ్యేయంగా భావిస్తూ రియల్ ఎస్టేట్ గ్యాంగులు పంట పొలాలను ప్లాట్లుగా చేసి వినియోగదారులకు మాయమాటలు చెప్పి ప్లాట్లు అంటగడుతున్నారు.దశాబ్ద కాలం పాటు పట్టణంలో ప్రైవేట్ భూములతో పాటు ప్రభుత్వ భూముల ఆక్రమణతో పాటు అసైన్డ్ భూములను ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగించిన రియల్ గ్యాంగులు ఇప్పుడు గ్రామలకు తరలి పోయి ఎకరాలకు ఎకరాలు పంట పొలాలను కొనుగోలు చేసి రెండు నుంచి మూడు గుంటలు ప్లాట్లుగా చేసి ఫామ్ ల్యాండ్‌ల పేరుతో వినియోగదారులకు బలవంతంగా కట్టబెడుతున్నారు.నిబంధనలను గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా ప్లాట్లు విక్రయిస్తున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యవసాయ భూములలో రియల్ ఏస్టేట్ వ్యాపారం చేయలంటే అట్టి భూములను కమర్షియల్ భూములుగా మార్చుకొని లే అవుట్ అప్రువల్‌తో పాటు టీటీసీపీ అనుమతి అదేవిధంగా ఆయా గ్రామ పంచాయతీలో అనుమతి పొంది రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ, విద్యుత్ సరఫరాతో పాటు గ్రీన్ ల్యాండ్‌ను వదిలిపెట్టాలి.ఇలా చేస్తే ఖర్చు తడిసి మోపాడై లాభాలు రావనే ఉద్దేశ్యంతో కేవలం రోడ్లు తీసి గుంటల వారిగా రాళ్ళు పాతి వ్యవసాయ భూమిలాగానే రిజిస్ట్రేషన్ చేస్తున్నారు.ఇల్లు కట్టుకునే సమయానికి గ్రామపంచాయతీలో కార్యదర్శిని, సర్పంచులను మేనేజ్ చేసేకోని వారికి నాయానో భయనో ఇచ్చి అడ్డదారిన ఇంటి నెంబర్ తీసుకొని ఇల్లు కట్టుకోవచ్చునని వినియోగదారులను నమ్మిస్తున్నారు.అదేవిధంగా మరికొన్ని రియల్ గ్యాంగులు అసైన్డ్ భూములను కాగితాలపై రంగుల రంగుల గీతలు గీసి ప్లాట్లు విక్రయిస్తూ మోసం చేస్తున్నారు.నర్సంపేట పట్టణాన్ని ఆనుకోని ఉన్న మహేశ్వరం,లక్నేపల్లి,రామవరం గ్రామపంచాయతీ పరిధిలలో ఇలాంటి మోసాలు జరుగుతున్నాయి.4 సంవత్సరాల క్రితం మహేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 10 ఎకరాల వ్యవసాయ భూమి ప్లాట్లుగా చేసి విక్రయించారే కానీ అక్కడ ఒక్క ఇల్లు కట్టిన దాఖాలాలు లేవు.తాజాగా రామవరం గ్రామపంచాయతీ పరిధి శివాణీ పాఠశాల వెనుక సుమారు 4 ఎకరాల వ్యవసాయ భూమిలో ఓ రియల్ ఎస్టేట్ గ్యాంగు భూమి చూట్టూ పెన్సింగ్ పెట్టి కంకర రోడ్లు వేసి 2 నుంచి 5 గుంటల వరకు రైతులకు వినియోగదారులకు అట్టగడుతూ ఇల్లు కట్టుకునేవరకు అనుమతులు ఇస్తాములే అని నమ్మిస్తున్నారు.ఎలాంటి అనుమతులు లేకపోయిన దర్జాగా ఫ్లాట్లు ఫర్ సేల్ లే అవుట్ నెంబర్లతో బ్యాంక్ లోన్ అవేలబుల్ అంటూ ఫ్లెక్సీలు పెట్టి ప్రచారం చేస్తున్నారు.ఇలాంటి బోర్డులు చూసిన వినియోగదారులు ఫ్లాట్లు కొనుగోలు చేయాలనే ఆశతో రూపాయలు లక్షలు వెచ్చింస్తున్నారు.గ్రామపంచాయతీ అనుమతి లేకుండా ఇష్టారాజ్యాంగ భూములు కొనుగోలు చేస్తూ ఇలాంటి రియల్ గ్యాంగుల పట్ల చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. రైతులు,వినియోగదారులు ఇలాంటి వారి మోసాల బారిన పడకూడదని పలువురు భావిస్తున్నారు.




నర్సంపేట
చెన్నారావుపేట
దుగ్గొండి
నెక్కొండ

## రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే యూత్ కాంగ్రెస్ లక్ష్యం

నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త



రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే యూత్ కాంగ్రెస్ లక్ష్యమని నర్సంపేట నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్ వేముల ఇంద్రదేవ్ అన్నారు. బుదవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంద్రదేవ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రబుత్వం కులమతాల మధ్య గొడవలు సృష్టిస్తూ రాజకీయ లబ్ధిపొందాలని చూస్తుందని మతతత్వ రాజకీయాలు చేస్తూ యువను మోసం చేస్తున్నదని రానున్న రోజుల్లో యువ ముందుండి రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్‌కుమార్; కీసరి అజయ్‌కుమార్, శంకరంతండా గ్రామ పార్టీ అద్యక్షులు హనుమనాయక్, ఖానాపురం మండల వైస్ ప్రెసిడెంట్ పల్ప ప్రశాంత్, మహమ్మద్ నజీర్, కుక్కల శంకర్, నగరబోయిన మహేష్,ములుకల మురారి దేశిసాయిపటేల్, జల రాముల్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ ఇన్స్పెక్టర్‌ను కలిసిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత

నెక్కొండ, మార్చి 6, ప్రభాతవార్త



నెక్కొండ మండలానికి బదిలీపై విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్‌ని మర్యాదపూర్వకంగా వన ప్రేమికుడు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య కలిసి ప్రత్యేకమైన స్వాగల అభినందనలు తెలిపారు.అనంతరం తన రాకకు తీపి గుర్తుగా ప్రత్యేకంగా వలగపండ్ల మొక్కును తన చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో నాటించారు.ఈ సందర్భంగా జబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ నేను మొట్ట మొదటిసారిగా నెక్కొండ మండలానికి సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి వచ్చిన సందర్భంగా నాతో వలగపండ్ల మొక్కను నాటించిన వన ప్రేమికుడు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్యకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.నేటి కాలంలో పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతగా నిర్వర్తించాలని అన్నారు.రాబోయే కాలంలో సకల కోటి జీవరాశులకు స్వచ్చమైన ఆనందకరమైన ఆరోగ్యకరమైన అందించి మన నేటి కాలపు మానవులగా కీర్తి ప్రతిష్టలు పొందుదామని అన్నారు. సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మోహన్ నాయక్, హోంగార్డు చిన్న నాయక్, రమేష్ పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ సేల్స్ పాయింట్లు పరిశీలించిన డిసిఓ

నర్సంపేట(ఖానాపూర్), మార్చి 6, ప్రభాతవార్త

ప్యాక్స్ ఖానాపూర్ పరిధిలో గల 4 ఫర్టిలైజర్ సేల్స్ పాయింట్లను బుధవారం వరంగల్ డిసిఓ సంజీవరెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా డిసిఓ మాట్లాడుతూ అన్ని గోదాములలో సరిపడా యూరియా ఉన్నదన్నారు.ప్రతి ఒక్క రైతు విధిగా తమ యొక్క ఆధార్ కార్డు తీసుకువచ్చి ఎరువుల బస్తాలు కొనుగోలు చేసుకోగలరని కోరారు. కీరు నాయక్ అసిస్టెంట్ రిజిస్టర్ వై ఆంజనేయులు, సీఈఓ సిఎసిఎస్ ఖానాపూర్ సిబ్బంది వెంకటేశ్వర్లు, రాజు, వినయ్ అశోక్‌లు పాల్గొన్నారు.



## జయముఖిలో జాతీయ ఔషద విజ్ఞాన విద్యా దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 6, ప్రభాతవార్త




ఫార్మా అన్వేషణ-2024 నేషనల్ ఫార్మసీ ఎడ్యూకేషన్ డే నేపథ్యంలో జయముఖి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు వివిధ కార్య క్రమాలను జరిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇండస్ట్రీ అకాడమియా ఇంటరాక్షన్ ప్రాముఖ్యతను తెలుపుతూ పోస్టల్ ప్రదర్వన ద్వారా సంక్షిప్తంగా దృశ్యరూపంలో గెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ డా.వాసుదేవమూర్తి పరిశ్రమలు విద్యాసంస్థల అనుసంధానం, పరస్పర సహకారంతో నూతన ఆవిష్కరణలు, అభివృద్ధికి దోహదపడుతుందని అని తెలిపారు. పరిశ్రమలతో కలిసి పనిచేయడం ద్వారా పరిశోదకులు తమ పరిశోదనతో నేరుగా సమాజాన్ని ప్రభావితం చేయవచ్చునా్నరు. డా.జీ.అనిల్‌కుమార్, డా.సయ్యద్ నిషాత్‌ఫాతిమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద ప్రజలపై మొండివైఖరి అనుసరిస్తున్న ప్రభుత్వం

నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త



భుములను ఉచితంగా క్రమబద్దీకరణ చేయుట విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల మీద వహిస్తున్న మొండి వైఖరికి నిరసిస్తుందని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. బుదవారం నర్సంపేట గౌరవ నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ, మేము అధికారంలోకి వస్తే నో ఎల్ఆర్ఎస్ అని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి ఇచ్చిన వాగ్ధానాన్ని తుంగలో తొకిక కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం హమాయంలో నామమాత్రపు ఫీజుతో ఎల్ఆర్ఎస్ కట్టి క్రమబద్దీకరించుకోవాలని దరఖాస్తులు ఇఆహ్వానిస్తే 25లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. దీన్ని ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కోర్టులో కేసు వేసి ఆపినారు. ఇప్పుడు అధికారంలోకి రాగానే మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతూ 2024 మార్చి 31లోపు ఎల్ఆర్ఎస్ కట్టాలని ఒత్తిడి తీసుకొని రావడం జరుగుతుందని ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలియజేస్తూ ఇచ్చిన మాట ప్రకారం ఉచిత క్రమబద్దీకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, బీఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, మున్సిపల్ కౌన్సిలర్స్ నాగిశెట్టి ప్రద్మప్రసాద్, దేవోజు తిరుమల, సదానందం, గాదె రజిత, చంద్రమౌళి, రామసహాయం శ్రీదేవి, సుధాకర్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి వెనుముద్దల శ్రీధర్‌రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ పార్టీ నాయకులు రావుల సతీష్, బీరం నాగిరెడ్డి, యాదగిరి, చుక్క అనిల్, గంప రాజేశ్వర్‌గౌడ్ సంపంగి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

చెన్నారావుపేట, మార్చి 6, ప్రభాతవార్త

అక్రమంగా నిలువ చేసిన రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై అరుణ్ తెలిపారు.అందిన సమాచారం మేరకు మండంలోని ఖాదర్‌పేట గ్రామంలో లక్కర్సు రాకేష్ అనే వ్యక్తి తన ఇంటి ప్రాంగణంలో పేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యం నిలువ చేసినాడు అని తెలియగానే ఆ ప్రదేశం చేరుకొని అట్టి బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఇట్టి బియ్యం 28 బస్తాల్లో సుమారు 13 క్వింటాళ్ నింపబడి ఉన్నాయి.అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# తప్పెవరిదీ...?




**-మెడికల్ ఆఫీసర్ వైద్య సిబ్బంది మధ్య కోల్డ్ వార్..**

**-జిల్లాలో వెనుకబడ్డ పిహెచ్‌సీ**

**-అవినీతిపై విచారణ చేపట్టని అధికారులు**

*రేగొండ, మార్చి 6, ప్రభాతవార్త*

ఒకప్పుడు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన గుర్తింపు పొంది రాష్ట్రంలోనే మూడో స్థానం దక్కించుకున్న రేగొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వెనుకబడడానికి కారణ ఎవరు..? మెడికల్ ఆఫీసర్‌కు సిబ్బందికి మధ్య కోల్డ్‌ఆవరన ఎందుకు జరుగుతుందని, పనిచేసే సిబ్బందిపై వైద్యాధికారిణి ఎందుకు పగ పెంచుకుంటుంది, సిబ్బందితో కో-ఆర్డినేషన్ చేసుకొని పనిచేయించాల్సిన మెడికల్ ఆఫీసర్ ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుంది, జిల్లాలో రేగొండ ఆరోగ్య కేంద్రం వెనుకబడడానికి కారణం ఎవరు. ఈవిషయాలపైనే మండలంలో ఇప్పుడు చర్చ జరుగుతుంది. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సుమారు 50మంది సిబ్బంది పనిచేస్తున్నారు. మండలంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంతో పాటు 11పల్లె దవాఖానాలు, మండలకేంద్రంలో ఒక సబ్‌సెంటర్ ఉన్నాయి. సిహెచ్‌ఓతో సహ, హెల్త్ సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, మొదటి, రెండవ, మూడవ ఏఎన్‌ఎంలే, ల్యాబ్ టెక్నిషియన్‌లు, ఫార్మసిస్ట్, పల్లె దశాఖానాలతో పనిచేసే వైద్యులతో మెడికల్ ఆఫీసర్ కో-ఆర్డినేషన్ చేసుకొని మండలంలో ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలి. కానీవారి అంతర్గత గొడవలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వచ్చే నిధుల విషయంలో సిబ్బందికి మెడికల్ ఆఫీసర్‌కి గొడవలు జరుగుతున్నాయని చర్చించుకుంటున్నారు. కంటి వెలుగు డబ్బులు మెడికల్ ఆఫీసర్ కాజేసిందని, తమకు పూర్తిస్థాయిలో డబ్బులు ఇవ్వలేదని ఇప్పటికే కొంతమంది సిబ్బంది మెడికల్ ఆఫీసర్‌పై డిఎంఅండ్‌హెచ్‌ఓకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. పల్లె దవాఖానలకు వచ్చే 50వేల రూపాయలను ఎందుకు ఖర్చు పెట్టడం లేదు అనే విషయాలపై సిబ్బంది మెడికల్ ఆపీసర్ అడిగినందుకే తమపై దురుసుగా ప్రవర్తిస్తుంని వైద్య సిబ్బంది డిఎంఅండ్‌హెచ్‌ఓకు ఫిర్యాదు చేశారు. ఒకప్పుడు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం జిల్లాలో వెనుకబడిపోయింది. జిల్లా వైద్యాధికారులు ఈసంఘటనపై ఎందుకు విచారణ చేపట్టడం లేదని పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఒక గాడిలో పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**-పల్లె దవఖానాల్లో ఉండని డాక్టర్లు..**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో మండలంలో 11పల్లె దవఖానాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పల్లె దవఖానాల్లో వైద్యులను నియమించింది. మండలంలోని సుల్తాన్‌పూర్, నిజాంపల్లి, గోరికొత్తపల్లి, తిరుమలగిరి, రంగయ్యపల్లి, కొడవటంచ మడతపల్లి, కనిపర్తి, చెన్నాపూర్, చిన్నకోడేపాక, బాగిర్థిపేట గ్రామాలలో పల్లె దవాఖానాలు ఉన్నప్పటికీ కొంతమంది అందులో నియమించిన వైద్యులు దుమ్మా కొడుతున్నారని సమాచారం, ఎలాంటి సమాచారం లేకుండా సెలవు పెట్టకుండా విధులకు హజరు కావడం లేదని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. చెన్నపూర్, మడతపల్లిలో పని చేయాల్సిన వైద్యులు పిహెచ్‌సీలో పనిచేసు_న్నారు. రంగయ్యపల్లిలో పనిచేయాల్సిన ఏంఎల్‌హెచ్‌పి సెలవు పెట్టకుండా విధులకు హజరు కావడం లేదని తెలిసింది. ఇప్పటికే బాగిర్థిపేటలో పనిచేసిన ఎంఎల్‌హెచ్‌పి రిజైన్ చేసినట్లు తెలిసింది.

## రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

**-సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**

*టేకుమట్ల, మార్చి 06, ప్రభాతవార్త*



టేకుమట్ల మండల కేంద్రం నుండి అంకుషాపూర్, సోమనపల్లి, సుబ్బక్కపల్లి, నవాబుపేట వరకు అధ్వానంగా ఉన్నటువంటి రోడ్డు గుంతలను మరమ్మతు చేయాలని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ బుధవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మారపల్లి మల్లేష్ మట్లాడుతూ నవాబుపేట సుబ్బక్కపల్లి సోమనపల్లి అంకుషాపూర్ టేకుమట్ల వరకు ఉన్నటువంటి రోడ్డు గుంతలతో అధ్వానంగా ఉన్నది గత పాలకులు రోడ్డు నిర్మాణం చేయడంలో విఫలమైనారు. వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. టూ వీలర్స్, ఫోర్ వీలర్స్, ఈ రోడ్డు వెంట పోవాలంటే ఎక్కడ ప్రమదాం జరుగుతుందని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం వలన టేకుమట్ల నుండి హనుమకొండకు పోవడానికి సులువైన మార్గంగా ఉంటుంది కానీ పాలకుల నిర్లక్ష్యం మూలంగా పనులు చేపట్టకపోవడం వలన రోడ్డు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందంగా ఉన్నది ఇకనైనా నియోజకవర్గ ఎమ్మెల్యే దృష్టి పెట్టి నిధులు మంజూరు చేయించి తక్షణమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన అన్నారు.

## దృశ్యశ్రవణ మాధ్యమాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

*ప్రభాతవార్త-హన్మకొండ:*



హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పలివేల్పులలోని రైతు వేదికలో బుధవారం ఏర్పాటు చేసిన దృశ్యశ్రవణ మాధ్యమాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ను మంజూరు చేసింది.దీని ద్వారా రైతులకు,అధికారులను శాస్త్రవేత్తలను అనుసంధానం చేసి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేయడం దీని ముఖ్య ఉద్దేశం.రైతులు పంటలలో వచ్చే సమస్యలను నేరుగా శాస్త్రవేత్తలతో చర్చించి పరిష్కారం పొందవచ్చును. ప్రారంభోత్సవాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభిస్తారు.జిల్లా కలెక్టర్ అక్కడ ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.

## తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. బుధవారం ఎంపీడీవో వీరేశం ఆధ్వర్యంలో ఎంపీపీ జక్కుల అనిత రమష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అరకొర అధికారులతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. రాబోవు రోజులలో నీటి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఇటీవల ముస్తా వాపూర్ గ్రామ శివారులో జరిగిన విద్యుత్ ప్రమాదంపై విద్యుత్ అధికారులను వైస్ ఎంపీపీ ఏజ్రా ప్రమాదంపై ప్రశ్నించగా ఉన్నతాధికార ఆదేశాలకు సమస్యను పరిష్కరిస్తామని, కొత్తకొండ ఏఈ హామీ ఇచ్చారు. కొన్ని శాఖల అధికారుల గైర్హాజాలతో అరకోరగా సర్వసభ్య సమావేశం జరిగింది. కొత్తకొండ ఎంపీటీసీ రాజమణి శ్రీనివాస్, రంగయ్యపల్లి ఎంపీటీసీ రఘు, భీమదేవరపల్లి ఎంపీటీసీ రమ ఆంజనేయులు, వంగర ఎంపీటీసీ కౌసల్య, మల్లారం ఎంపీటీసీ రజిత, శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ రాజమల్లారెడ్డి, ఏఈ సంతోష్, ఏబీఎం దేవేందర్, ముల్కనూర్ పిహెచ్‌సి వైద్య అధికారులు రాజేశ్వర్, అంగన్వాడీ సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించాలిస్న వేడుకలను ఆ రోజు శివరాత్రి ఉన్నందున ముందుగానే ఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ నందు వరంగల్ రీజినల్ మేనేజర్ జె.శ్రీలత ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అత్యద్భుతంగా ప్రతిభ కనబరిచి రాణిస్తున్నారని వారి ఓర్పు,సహనం వారి పురోగతికి ముఖ్య కారణమని అన్నారు.ఆర్టీసీలో మహిళా కండక్టర్ల ఉద్యోగం ఎంతో శ్రమతో కూడుకున్నదైనప్పటికీ వారందరూ చాలా ఓర్పుతో విధులు నిర్వహిస్తూ ప్రయాణికులకు సేవలు అందిస్తూ ఆర్టీసీ అభివృద్ధిలో వారు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.మహిళలందరికీ ,ఆర్టీసీ మహిళా ఉద్యోగులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం నిరంతరం ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిలా ప్రయాణికులను శాలువాలతో సత్కరించి అభినందించారు.వారి వివరాలు బి రమాదేవి, జూనియర్ అసిస్టెంట్, మేడారం, ఎం.రజిత, ఐసీడీప తాడ్వాయి, కే.సమ్మక్క కాటాపూర్, ఆర్.శారద, ఐసీడీప రంగాపూర్, పి.జయశ్రీ ప్రిన్సిపల్ జాకారం, ఆర్ స్వాతి,గృహిణి హనుమకొండవీరితో పాటు ఏప్రిల్ 2023 నుంచి ఇప్పటివరకు అత్యధిక ఈ పీకే సాధించిన మహిళా కండక్టర్లను శాలువాలతో సత్కరించారు.మహిళా సూపర్వైజర్లు జె.భవాని, నర్సంపేట డిపో , ఏఎంటి మరియు శ్వేత జనగామ డిపో, ఎంఎఫ్ లను కూడా ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కె.భాను కిరణ్, డివైఆర్ఎంఓ ఎం మాధవరావు, డివైఆర్ఎంఎం లావణ్య, ఏఓ శ్రీ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.




## చిట్యాల సిఐగా బాధ్యతలు చేపట్టిన మల్లేష్ యాదవ్

**-సిఐని కలిసిన ఎస్సైలు**

*చిట్యాల, మార్చి 6, ప్రభాతవార్త*





చిట్యాల సీఐగా మల్లేష్ యాదవ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీఐ వేణుచందర్‌ను బదిలీ చేస్తూ చిట్యాల సిఐ మల్లేష్ మాదవ్‌ను నియమించారు. ఈమేరకు ఆయన చిట్యాల సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ మల్లేష్‌ను చిట్యాల ఎస్సై రమేష్, మొగుళ్లపల్లి ఎస్సై మాధవ్ గౌడ్, టేకుమట్ల ఎస్సై సుధాకర్, రేగొండ ఎస్సై రవికుమార్, గణపురం ఎస్సై మచ్చ సాంభమూర్తిలు సిఐని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలసిన కరపత్రాలు కలకలం రేపుతున్నాయి. కరకగూడెం మండలంలో కొత్తూరు,గొల్లగూడెం అనంతారాం అల్లేరుగూడెం తదితర గ్రామా శివారులో మావోయిస్టులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య ఆదివాసి సంఘం భద్రాద్రి కొత్తగూడెం పేరిట కరపత్రాలు వెలిసాయి.ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మావోయిస్టు దళం చెరనుండి మహిళల విముక్తి కై పోరాడుదాం,మావోయిస్టు దళంలో మహిళలపై లింగ వివక్షకు అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుదాం దళంలో మహిళలతో వంటపని బ్యాగులుమోయంచడం,నాయకుల వ్యక్తి గత పనులకు బానిసలుగా చూసే పద్ధతి నుండి విముక్తిపై పోరాడుదాం విద్యా,ఉద్యోగం వ్యాపార అవకాశాలను వాడుకొని ప్రగతిని సాదిద్దాం మహిళా రిజర్వేషను ఉపాయోగించుకొని మనమే పాలకులుగా మారుదాం అంటు మంగళవారం రాత్రి కరపత్రాలు వెలిసాయి.

# మహాశివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

గార్ల, మార్చి6 ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా గార్లమండల కేంద్రం, మండలంలోని పుల్లూరు, మర్రిగూడెం, రాజ్యతండా(చాంప్లతండా)లలో స్వయంభూగా వెలసి కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా వెలుగొందుతున్న శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి, త్రికుటేశ్వర ఆలయం, రామలింగేశ్వర, శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణదేవి సమేత శ్రీకాశివిశ్వేశ్వర స్వామి ఆలయాలు శివపార్వతుల కళ్యాణానికి రంగులు అద్దుకుని ముస్తాబైనాయి. పుల్లూరు గ్రామంలో కాకతీయుల కాలంలో కాకతీయులు నిర్మించిన త్రికుటేశ్వర ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు ఈనెల7 నుండి 9వరకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు ఉమాకర్ తెలిపారు. 7న గణపతి కళ్యాణంతో పాటు రాత్రి 8గం.లకు స్వామివారికి ప్రత్యేక పూజలు, 8న ఉదయం 5గం.లకు అభిషేకం, రాత్రి 8గం.లకు కళ్యాణం వైభవంగా జరుపబడునని, మరుసటి రోజు 11గం.ల నుండి సాయంత్రం 4గం.ల వరకు భక్తులకు అన్నదానం, 5గం.లకు శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను గ్రామంలో శోభయాత్ర నిర్వహిస్తారని తెలిపారు. మండల పరిధి మండల కేంద్రం



నుండి అప్పసముద్రం కట్ట మీదుగా ఒక్కటిన్నర కీ.మి కూతవేటు దూరంలో గల రాజ్యతండా(చాంప్లతండా) గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణ సహిత కాశివిశ్వేశ్వరస్వామి ఆలయంలో గత మూడు సంవత్సరాలుగా మహాశివరాత్రి పర్వదినాన ఉదయం స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణం వైభవంగా జరపటం ఆనవాయితిగా వస్తుందని ఆలయ అర్చకులు డి. శ్రీనివాస్ అన్నారు. 8నశుక్రవారం తెల్లవారు జాము 4.30గం.ల నుండి ఏకాదశి మహాన్యస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించబడునని తెలిపారు. ఉ.9గం.లకు చల్లా రామశాస్త్రీ వేదపండితుల బృందం చే స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించబడునని, 10.30గం.లకు గ్రామంలో స్వామివారి పల్లకీసేవ శోభయాత్ర నిర్వహించబడునని తెలిపారు. శివపార్వతుల కళ్యాణం మండల పరిధిలోని భక్తులు ఈకళ్యాణాన్ని తిలకించుటకు అధికసంఖ్యలో పాల్గొంటారు. మహాశివరాత్రిని పురష్కరించుకొని భక్తులు తెల్లవారుజామునే మేల్కోని తలంటు స్నానాలు ఆచరించి శివుణికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి జాగారం ఆచరిస్తే కోరుకున్న కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. ఈజాగారాలను చేసినభక్తులు రాత్రిపూట జరిగే కళ్యాణాన్ని తిలకించి మొక్కులు తీర్చుకుంటారు. సంవత్సరం పొడుగునా వచ్చే 12శివరాత్రులు కంటే ఈమహాశివరాత్రి పర్వదినం చాలగొప్పదని శివుణికి ప్రీతి ప్రాప్తమైన రోజుని పురాణాలు చెపుతున్నట్లు పండితులు అంటున్నారు. ఈపవిత్రమైన రోజున శివపార్వతులకు కళ్యాణం జరపటం ఆచారంగా వస్తుందని ఈమహాశివరాత్రి పర్వదినం వేసవికాలం ప్రారంభలోనే వస్తుందన్నారు. అధికసంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి స్వామివారి కృపకు ప్రాప్తులు కాగలరని ఆలయ అర్చకులు కోరారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త



పర్యావరణాన్ని పరిరక్షించుకుంటేనే భూమిపై మానవుని మనుగడ సాధ్య పడుతుందని కాకతీయ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర ప్రొఫెసర్ సిహెచ్ సంజీవరెడ్డి, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ రసాయన శాస్త్ర విశ్రాంత ప్రొఫేసర్ కే.లక్ష్మారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ మల్ల నవీన్‌లు అన్నారు. బుదవారం నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేటలోని అన్ని సైన్స్ విభాగాలు, తెలంగాణ అకాడమీ ఆఫన సైన్సెస్(టాస్) సంయుక్త ఆధ్వర్యంలో పర్యావరణం సమస్యలు పరిష్కారాలు అనే అంశంపై ఒక్క రోజు జాతీయ సదస్సు నిర్వహించారు. పర్యావరణ సమస్యలు-పరిష్కారాలు అనే విషయంపై అనేక సూచనలు చేశారు, ప్లాస్టిక్ నివారణ, రసాయ ఎరువులు, మందులు, విషవాయువులను నియంత్రించడం, మొక్కల పెంపకం, చెట్ల నరికివేతను నియంత్రించడం లాంటి వాటిపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలన్నారు. కళాశాల ఐయూఏసీ కోఆర్డినేటర్ డ.ఏ.శ్రీనాథ్, తోట రమేష్, డా.జి.ప్రసూన, యం.నరేందర్, పి.త్యాగయ్య, డా.వి. పూర్ణచందర్, డా.బి.విష్ణుకుమార్, డా.ఐ శివనాగ శ్రీను, డా.టిసుమతి, యల్ సత్యనారాయణ, యం. సమ్మయ్య, డా.బి.రమేష్ ఎం. శైలజ, డా.ఆర్. కుమారస్వామితో పాటు నాన్‌టీయింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

దుగ్గొండి, మార్చి 6, ప్రభాతవార్త

మండలంలోని నాచినపల్లి సొసైటీ ఉపాధ్యక్షుడు గుడిపల్లి ధర్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిధుల దుర్వినియోగంపై ఆరోపనలు చేసినప్పటికి వాస్తవాలు గ్రహించడం లేదని బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి మిత్రుల సహాయం

చెన్నారావుపేట, మార్చి 6, ప్రభాతవార్త



మండలంలోని చిన్న గురిజాల గ్రామంలో ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబానికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన వెంగల దాసు కోటేశ్వర్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు అతనితో పాటు పదో తరగతి చదివిన 1997-98 బ్యాచ్ విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. రూపాయలు 20వేలను అతని కుమార్తె అక్షయ పేరా పోస్టాఫిస్‌లో చేసిన డిపాజిట్‌తో పాటు 50 కిలోల బియ్యాన్ని బుదవారం వారికి అందించి మనోధైర్యం కల్పించారు. ఇలానే ఆదపలో ఉన్నవారికి నిరుపేదలకు తమవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని వారు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారానికి మోతె నవత, కొంపెల్లి లలిత, పాక సంగీత, పోశాల రజిత, మంద వసంత, బండారి ధనలక్ష్మి, అల్లి శ్రీను, బొమ్మగాని యాకయ్య, గొనకొండ వేణు, పోతు రాంబాబు, వేణు, రాజు, రాజేందర్ తదితరులు ఉన్నారు.

## పది ప్రశ్నపత్రాలు పోలీస్టేషన్‌లో భద్రం

చెన్నారావుపేట, మార్చి 6, ప్రభాతవార్త

పదో తరగతి పరీక్షల ప్రశ్నపత్రాలను సంబంధిత అధికారులు చెన్నారావుపేట పోలిస్టేషన్‌లో బుదవారం భద్రపరిచారు. వార్షిక పరీక్షలు ఈ నెల 18 నుండి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో విద్యాశాఖ అధికారుల నుండి వచ్చిన ప్రశ్నాపత్రాలను పోలీస్టేషన్‌కు తరళించారు. ఎస్‌హెచ్‌వో కస్టోడియన్ అధికారిని పాపమ్మ, చంద్రమౌళి వెంకటరామ్‌నర్సయ్య, ప్రసన్నలక్ష్మి, రూట్ ఆఫీసర్ సారయ్యలు స్టేషన్‌లో అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలెపల్లి రవి, సిఆర్‌పిలు బాలు, స్వామి, సిబ్బంది స్వర్ణలత తదితరులు ఉన్నారు.

## మండల యాదవసంఘం అద్యక్షులుగా మహేష్

గార్ల, మార్చి6 ప్రభాతవార్త: గార్లమండల తెలంగాణ యాదవ మహాసభ నూతన మండల అద్యక్షులుగా చెవుల మహేష్ యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శిగా గోళ్ళ గణేష్ యాదవ్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అద్యక్షులు సూత్రపు రాజు తెలిపారు. మండల కేంద్రంలోని వర్తకసంఘభవన్‌లో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జాతిఐక్యమై హక్కుల, సమస్యల పరిష్కారానికి త్రిఒక్కరు భాగస్వాములై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువత ముందడుగు వేసి రానున్న ఎన్నికల్లో యాదవ రాజ్యాధికారం కోసం కృషి చేయడమే కాకా రాజకీయాల్లో మార్పుకు కృషి చేయాలని కోరారు. నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతు మాపై నమ్మకం ఉంచి సంఘం పదవి బాద్యతలు అప్పజెప్పడం మరింత బాద్యతను పెంచిందని సంఘం



బలోపేతానికి, హక్కులు, సమస్యల పరిష్కారం కోసం మావంతు కృషి చేస్తామన్నారు. ఎంపికకు సహకరించిన జిల్లా, మండల సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నసర్ల బాబురావు,యాదవ్, మానుకోట పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దబోయిన రవియాదవ్, మండల గౌరవ అద్యక్షులు గజ్జి రామయ్యయాదవ్, సంఘం నాయకులు పల్లెబోయిప లింగయ్య, దొడ్డ రామయ్యయాదవ్, పల్లెబోయిన మోహన్‌యాదవ్,చల్లా వినయ్ యాదవ్, తోడేటి రాజుయాదవ్, తదితరులున్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు
మహబూబాబాద్
మరిపెడ
కురవి
గార్ల

## కాంగ్రెస్ పార్టీతోనే గిరిజన తండాల అభివృద్ధి

మరిపెడ,మార్చి6,ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీతోనే గిరిజన తండాలు అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్‌పార్టీ యువజన నాయకులు జర్పుల విజయ్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని బాల్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని జర్పులతండా, భూక్య తండా నుండి జామ్లతండా వరకు ఉపాధిహామి నిధుల ద్వారా రూ.5లక్షలతో మంజూరు చేసిన సిసిరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ సహకారంతో నియోజకవర్గంలోని తండాలు అభివృద్ధికి నోచుకోనున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ గిరిజనులకు అమలు చేసిన రిజర్వేషన్ ద్వారానే గిరిజనులు అభివృద్ధి చెందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్య మంగ్య, జర్పుల శ్రీనునాయక్, జితేందర్, లక్ష్మణ్‌నాయక్, మహేష్, పాపులాల్, సోమ, కర్ణ, అనిల్, రమేష్, మంగ్య, యువకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## అనాధపిల్లల సంరక్షణ బాధ్యత ప్రభుత్వాలదే

గార్ల, మార్చి6 ప్రభాతవార్త:



తల్లిదండ్రులు లేని అనాధ పిల్లల సంరక్షణ బాధ్యత కేంద్రరాష్ట్రప్రభుత్వాలు తీసుకుంటాయని చైల్డ్‌వెల్ఫేర్ కమిటి సభ్యులు, జాతీయ అవార్డు గ్రహిత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అమ్మాయిలు 18సంవత్సరాలు, అబ్బాయిలు 21సంవత్సరాల లోపు వివాహం చేయడం చట్టరిత్యా నేరమన్నారు. అక్రమంగా దత్తత, అబార్షనులు, చిన్నపిల్లలను పనిలో పెట్టుకుని పనిచేయించడం చట్టరిత్యా నేరమని ఆయన సూచించారు. ఈవిషయాలపై మండల పరిధి గ్రామస్థాయిలో చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎంపిడిఓ మంగమ్మ, ఎంపిఓ రజిని, అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, తదితరులున్నారు.

## సిఐని కలిసిన నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త

నర్సంపేట టౌన్ సిఐని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు టౌన్ సిఐ రమణామూర్తి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరి మోడెం ఎల్లాగౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్‌కుమార్, కీసిరి అజయ్‌కుమర్, ఖానాపురం మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ పల్స ప్రశాంత్, మహ్మద్ నజీర్, క్కుల శంకర్, నగరబోయి మహేష్, ములుకల మరారి, దేశి సాయిపటేల్, జడల రాహుల్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పొలాలకు పరిహారం చెల్లించాలి: మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

*మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త*

ప్రభుత్వం ఎండిన పంట పొలాలను గుర్తించి రైతులను నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జూలకంటి రంగారెడ్డి కోరారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని జప్తివీరప్పగూడెం, అన్నారం గ్రామాల్లో ఎండిన పొలాలను పరిశీలించి మాట్లాడుతూ పంట చేతికందే సమయంలో నీరందక వేలాది ఎకరాలు ఎండిపోయాయని, ప్రభుత్వం బాధితులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. నియోజకవర్గంలో తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రెండు మూడు కిలోమీటర్ల దూరం నుండి తాగునీరు ట్యాంకర్ల ద్వారా తీసుకొచ్చి కాలం గడుపుతున్నారని, ప్రభుత్వ యంత్రాంగం, మంత్రులు, ప్రభుత్వ అధికారులు తక్షణమే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి వ్యవసాయ, రెవిన్యూ అధికారులు కలిసి ఎండిపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక



పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, శ్రీను, నాగయ్య, నాగరాజు, రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హామీలపై పాలకులను నిలదీస్తాం

**-నాడు అసెంబ్లీలో ఎల్ఆర్ఎస్‌కు అడ్డుతగిలి..నేడు అమలు చేయడం సిగ్గు చేటు..**
**-514 అడుగులున్నా సాగుకు నీరిచ్చిన గొప్ప వ్యక్తి కెసిఆర్: మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు**

*మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త*





కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై పాలకులను అడుగడుగునా నిలదీస్తామని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఎల్ఆర్ఎస్ రద్దు సాగు ఎడమకాల్వకి నీటిదుదల చేయాలంటూ బిఆర్ఎస్ పిలుపు మేరకు బుధవారం మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం భాస్కర్‌రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎల్ఆర్ఎస్ అమల్లోకి తెస్తే అప్పుడు ప్రతిపక్షలో ఉన్న ప్రస్తుత మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డిలు తీవ్రంగా అడ్డుకున్నారని..ఇప్పుడు మంత్రిస్థాయిలో ఉన్న నాయకులు 25వేల కోట్ల ప్రజాధనం లూటి చేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజీకి పగుళ్ళు ఏర్పడితే నిర్మాణ సంస్థని బాధ్యుల్ని చేయాల్సిన పాలకులు ప్రతి పక్షాన్ని బద్నామ్ చేయడం సరైంది కాదన్నారు. సాగర్ ప్రాజెక్టులో 510 అడుగుల నీరున్నప్పుడు కూడా సిఎం కెసిఆర్ రైతు ప్రయోజనాల కోసం ఎడమకాల్వకు నీరు విడుదల చేశారని..ప్రస్తుతం 516 అడుగులు నీరున్నా నీటి విడుదల చేయకపోవడం రైతుల పట్ల కాంగ్రెస్ కక్షపూరిత వైఖరికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, పెద్ది శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, మట్టపల్లి సైదులుయాదవ్, చిర మల్లేష్, కంచుగంట్ల లింగయ్యయాదవ్, సాధినేని శ్రీనివాస్‌రావు, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎండి షోయబ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుల నిరసన

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 6 ప్రభాతవార్త*

ఎల్ఆర్ఎస్‌పై (లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం) తెలంగాణ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ శాసనసభ్యులు సైదిరెడ్డి పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ శ్రేణులు హుజూర్‌నగర్ పట్టణంలో బుధవారం ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు, ప్రస్తుత మంత్రులు నో ఎల్ఆర్ఎస్, నో టిఆర్ఎస్ అని చెప్పి ఇపుడు ఎల్ఆర్ఎస్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 2020నుంచి పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పూర్తిచేసి మార్చి 31 లోగా క్రమబద్ధీకరణ ప్రక్రియను ముగించాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై ఆర్థికభారం మోపడానికి ఎల్ఆర్ఎస్‌ను ఆదాయ వనరుగా వాడుకుంటుందని అన్నారు. బిఆర్ఎస్ పథకాలకు ఆనాడు అడ్డు చెప్పి ఇపుడు అవే పనులు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్ నేతలు చెప్పిన మాటలు గాలికి వొదిలి నాలుక మడతేశారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తామని ప్రస్తుత డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క నాడు హామీ ఇచ్చారని ఇపుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యే, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉచితంగా భూములు





క్రమబద్ధీకరిస్తానని చెప్పిన విషయం మరిచ్చిపోయారా అని గుర్తు చేశారు. ఈ ధర్నాలో జడ్‌పిటిసిలుకొప్పుల సైదిరెడ్డి, జగన్‌నాయక్, చింతారెడ్డి చంద్రకళ, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు జక్కుల వీరయ్య, దొంగరి మంగమ్మ, మాజీ జడ్‌పిటిసి చెన్నబోయిన సైదులు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, నాగండ్ల శ్రీధర్, విజయ్‌బాబు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్,మండల పార్టీ అధ్యక్షులు బసవయ్య, అరిబండి సురేష్, కిష్టపాటి అంజిరెడ్డి, అబ్దుల్‌నబీ, చెవుల కవిత, డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి, రాంబాబు, సోమగాని ప్రదీప్, సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరు సహరించాలి

**-వన్‌టౌన్ సిఐ సుధాకర్**

*మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త*

శాంతిభద్రతల పరిరక్షణకు ప్ర జలందరూ సహకరించాలని ఒకటవ పట్టణ ఇన్స్‌పెక్టర్ జి.సుధాకర్ అన్నారు. ఇక్కడ సిఐగా పనిచేసిన పిడిఎన్ ప్రసాద్ బదిలీపై హైద్రాబాద్‌కు వెళ్లడంతో ఆయన స్థానంలో హైద్రాబాద్‌లోని పనిచేస్తున్న సిఐ సుధాకర్ బదిలీపై వన్‌టౌన్ పోలీ స్‌స్టేషన్‌కు వచ్చారు. బుధవారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరిం చారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ అక్రమ దందా, నేరాలను అరికట్టేందుకు ప్రజ ాప్రతినిధులందరూ సహరిం చాలన్నారు.



# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*గుండాల,మార్చి06, ప్రభాతవార్త :*

అక్రమగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిర్రగూడూరు గ్రామ శివారులో బిక్కేరు వాగు నుండి ఎలాంటి అనుమతి లేకుండా చౌగోని సందీప్ తన యొక్క ట్రాక్టర్‌తో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు వాగు వద్దకు ట్రాక్టర్‌ను సీజు చేసి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

# డిఎస్‌పి రవికుమార్‌కు ఘన సన్మానం

*మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త*



విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్వర్యంలో బుధవారం సూర్యాపేట డిఎస్‌పి రవికుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన అనంతరం పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ప్రజలకు 24గంటల పాటు విద్యుత్ అందించడంలో విద్యుత్ ఉద్యోగ సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు మారం శ్రీనివాస్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రావు,డివిజన్ అధ్యక్షులు వంగర కృష్ణారావు, వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, భరత్‌కుమార్, శ్రీనివాస్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం

*మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త*



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం మిర్యాలగూడ ఆర్టీసి డిపోలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగులు మహిళా కండక్టర్లను ఘనంగా సన్మానించారు. డిపోమేనేజర్ పాల్ మాట్లాడుతూ భార్యగా తల్లిగా ఉద్యోగిగా మహిళలు అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో మహిళల పాత్ర ఎనలేనిదని, వారిని గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటిఎం సంధ్యారాణి, రమణ, సైదమ్మ, పుష్ప, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దిలావర్‌పూర్‌లో ప్రత్యేక వైద్య శిబిరం

*మిర్యాలగూడ,మార్చి 6 ప్రభాతవార్త*



మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం దిలావర్‌పూర్ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఎంపిటిసిసలహోరం జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి అధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామంలో వైరల్ ఫీవర్ విజృంభిస్తుండగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) దృష్టికి తీసుకెళ్లడంతో బుధవారం పిహెచ్‌సి డాక్టర్ నాగేశ్వర్‌రావు అధ్వర్యంలో గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, అంజమ్మ, సరిత, శారదా, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్సీ కోటిరెడ్డి

త్రిపురారం,6మార్చి,ప్రభాతవార్త:
వ్యవసాయం,వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతనంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అందు బాటులో ఉన్న ఆధునిక సాంకేతి కతను విని యోగి ంచుకొని వ్యవసాయ అది కారులు శాస్త్ర వేత్తల సలహాలు అందించే రైతు నేస్తం కేంద్రాలను సద్వినియోగం చేసు ుకోవాలని ఎమ్మెల్సీ మంకెన చిన కోటిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 110 రైతు వేదికలను దృశ్య, శ్రవణ విధానంతో ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేసే ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన రైతు నేస్తం కేంద్రాలను బుధవారం నియోజకవర్గ ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్, డిడిఏ హుస్సేన్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టుగా రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుసంధానం చేసి ఈ కార్యక్రమాల ద్వారా రైతులకు నూతన వంగడాల ఎంపిక,నూతన సాగు పద్ధతులతోపాటు చీడపీడల నివారణ,తెగుళ్ల నిరోధం, పంటల దిగుబడి,మార్కెటింగ్ తదితర అంశాలను అనుభవం ఉన్న ఆదర్శ రైతుల అభిప్రాయాలతో సహా తెలుసుకునే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్ర మంలో ఎంపిపి అనుముల పాండ మ్మ,జెడ్పీటిసి ధనావత్ భారతి, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్,వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య,హాలియా డివిజన్ వ్యవ సాయ సహాయ సంచాలకులు వెంకటం ువీందర్, మండల వ్యవసాయ అధికారిణి పార్వతి చౌహాన్,మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ ఎస్.శశికళ, మండల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి,ధనావత్ భాస్కర్ నాయక్, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, ఏఈవోలు నాగరాజు, ఎల్.స్వాతి, క్రాంతి,స్వాతి,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

కేసముద్రం, మార్చి 6, ప్రభాతవార్త
మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలోని పాఠశాలలో పదొవ తరగతి విద్యార్థులకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్ళతో కూడిన పరీక్ష సామాగ్రిని ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చిలువేరు సమ్మయ్యగౌడ్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించి పాఠశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు పేరు తేవాలన్నారు. నేటి సమాజంలో చదువుకున్న వారికే మంచి గుర్తింపు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కోట కనకయ్య, నరేటి కొమురయ్య, రాచర్ల రాములు, ప్రవీణ్‌కుమార్, నర్సయ్య, దాసు, రాజేందర్, శ్రావణ్, వెంకన్న, వంశీ, యాకన్న, శ్రీను, ఉప్పలయ్య, రవి, నాగన్న, భాస్కర్, మహేష్, కళాధర్, పాఠశాల ఉపాద్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలి

మోతె,6మార్చి,ప్రభాతవార్త:
వేసవిలో గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని ఇన్చార్జ్ ఎంపిడివో హరిసింగ్ నాయక్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు,పంచాయతీ కార్యదర్శులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. రానున్న మూడు నెలల్లో గ్రామాలలో నీటి సమస్య రాకుండా అప్రమత్తంగా ఉండి,ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అన్నారు.బోరు మోటార్లు కాలిన వెంటనే మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు నీటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలని సూచించారు.ఉపాధిహామి సిబ్బంది గ్రామాలలో ఉపాధి హామీలో కూలీలకు పని కల్పించి ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సంఘమిత్ర డిటి సూరయ్య, ఏఈ మణికంఠ, ఏపివో నగేష్,టిఏలు,ఫీల్డ్ అసిస్టెంట్లు,కార్యదర్శులు పాల్గొన్నారు.



# 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత: ఎస్ఐ రవికుమార్

మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త
అక్రమంగా అంధ్రాకు తరలిస్తున్న 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, బొలెరో వాహనాన్ని, ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు. బుధవారం తెల్లవారుజామున వాడపల్లి సరిహద్దు చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా , ఐదుగురు వ్యక్తులు మహేంద్ర బొలెరో వాహనంలో 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని తెలంగాణ నుండి దాచేపల్లి వైపు తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. బియ్యాన్ని,వాహనాన్ని, నిందితులను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అయన తెలిపారు.

# బిఆర్ఎస్ నేతలు ప్రజలని మోసం చేయడం మానుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 6 ప్రభాతవార్త
బిఆర్ఎస్ పార్టీ నేతలు అధికారం కోల్పోయినా ఇంకా ప్రజలను మోసం చేయడం మాత్రం మానకోలేదని హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అ న్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ స్కీంమీద బిఆర్ఎస్ నేతలు చెపుతున్న మాటలు అవాస్తవాలని అన్నారు. ఎల్ఆర్ఎస్‌ను ప్రారంభించింది బిఆర్ఎస్ నేతలే అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఎల్ఆర్ఎస్ స్కీం పేరుతో 25లక్షల 44వేల దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టి వేధించిన గతబిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ స్కీం లబ్దిదారులకు ఇబ్బంది కలగకుండా క్లియర్ చేస్తుంటే ఓర్వలేక విమర్శలు, ధర్నాలకు దిగటం బిఆర్ఎస్ నేతలకే చెల్లిందన్నారు. ఎల్ఆర్ఎస్ సరళీకరణ వల్ల రిజిస్ట్రేషన్లు పెరగడమే కాకుండా భవన నిర్మాణాలు పెరిగి కార్మికులకు ఉపాధికూడా లభిస్తుందని అన్నారు. చౌకబారు విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని బిఆర్ఎస్ నేతలకు హితవు పలికారు.

# మోడీ నారీశక్తి వందన్ ప్రపంచ దేశాలకే ఆదర్శం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 6 ప్రభాతవార్త
కేంద్రంలోని మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం నారీ శక్తి వందన్ కార్యక్రమం ప్రపంచ దేశాలకే ఆదర్శమని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ అంబళ్ల నరేష్‌గౌడ్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో నరేంద్ర మోడీ నారీ శక్తి వందన్ లైవ్ టెలికాస్ట్ కార్య క్రమం మహిళలకు ప్రదర్శన చేసి చూపించి మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో సగభాగమైన మహిళలు ఎన్నో రంగాలలో ముందుకు నడుస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో మహిళలు చైతన్యం కావలసిన అవసరం ఉందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మోడీ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అందిస్తున్న విషయం ప్రజలు గమనించాలన్నారు. ప్రతి మహిళ విజయానికి చిరునామాగా మారాలన్నారు. భారతీయ సంస్కృతి అయిన చీరకట్టు, బొట్టు, నడక విదానాలతో కార ్యక్రమంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుండెబోయిన వీరబాబు, కుక్కడపు వెంకటేశ్వర్లు, బిజెపి పట్టణ అధ్యక్షులు ఇంటి రవి, మండల అధ్యక్షులు కుందూరు కోటిరెడ్డి, కీతా శ్రీనివాస్, పార్ధనబోయిన విజయ్, విజయభాస్కర్‌రెడ్డి, దుండిగల ఎల్లయ్య, నర్సింగ్ అంజయ్య తదితరులు



# డా.గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డికు ఘనసన్మానం

మోత్కూర్,మార్చి06, ప్రభాతవార్త :



బుధవారం మోత్కూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మినర్సింహారెడ్డిని దత్తప్పగూడెం గ్రామ శాఖ నుండి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు, మాజీ ఐడీసీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, ఎంపీటీసీ డాక్టర్ ఆకవరం లక్ష్మణాచారి, అధ్యక్షులు తెప్పాల రాయల్, మోత్కూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకుడు కారు పోతుల శ్రీనివాస్ శిరీష, నాయకులు నారమల్ల రవి, గుండు యాదగిరి, శీలం రాజు, ఎలుగులింగమల్లు, ఎండి.జహంగీర్, భోనగిరి సంతోష్, బందెల వెంకన్న పాల్గొని శాలువాతో సత్కరించారు.

# ఘనంగా స్వామివారికి సహస్రనామ పుష్పార్చన



హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 6 ప్రభాతవార్త
హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహలక్ష్మి వేణుగోపాలస్వామి వారి దేవాలయంలో బుధవారం స్వామివారికి ఘనంగాసహస్రనామ పుష్పార్చన నిర్వహించారు. బూరుగడ్డ గ్రామస్థులైన పార్తనబోయిన నాగరాజు శైలజ దంపతులు ఈ కార్యక్రమం చేయించారు. అనంతరం భక్తులకు అన్నదానం వితరణ చేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.పి.లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ సైదులు, అర్చకులు హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, వెం కటేశ్వర్లు, కనకయ్య, వెంకటేశ్వర్లు, గురవయ్య, గురయ్య, విజ యశ్రీ, మేడలమ్మ, .గోవిందరెడ్డి, .కిరణ్‌గౌడ్, ఉపేందర్, భక్తులు, భక్తురాళ్లు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తరలింపు

పాలకవీడు మార్చి 6 ప్రభాతవార్త
యల్లాపురం గ్రామానికి చెందిన కొప్పు దుర్గయ్య ఎలాంటి అనుమతులు లేకుండా మూసీ నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుబడి చేసి కేసు నమోదుచేసితదుపరి చర్య నిమిత్తం మైనింగ్‌కు వ్రాయడం అయింది.



# రైతులు సాంకేతికంగా అభివృద్ధి చెందాలి

**-రైతు నేస్తంను వర్చువల్ ద్వారా ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



*మహబూబాబాద్,మార్చి 6,(ప్రభాతవార్త*

రైతులందరు సాంకేతికంగా ముందుకు వెళ్లాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వర్చువల్ విధానంలో రైతునేస్తంను ప్రారంభించారు. జిల్లాకేంద్రంలోని ఏటిగడ్డతండా రైతువేదికలో నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌లు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు అందించడం కోసమే రైతునేస్తంను ప్రారంభించామన్నారు. ఈ పథకం ద్వారా రైతులకు ఏ సీజన్‌లో ఏ పంటలు వేయాలి, ఏ సమయంలో ఎరువులను వాడాలో, భూమి యొక్క సాంద్రత పంటలకు సంబంధించిన పూర్తి వివరాలను ఇందులో తెలుసుకోవచ్చన్నారు. 26రకాల పంటలకు గాను వానాకాలం, రబి సీజన్‌లో ఏ పంటలు వేయాలనేది తెలుసుకోవచ్చన్నారు. పంటలపై భీమా సౌకర్యం కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో రైతునేస్తం కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేలా సంబంధిత అధికారులు కృషిచేయాలని ఎమ్మెల్యే మురళినాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌లు సంబంధిత అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

**- ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి**
**- భక్తులకు అన్నిసౌకర్యాలు ఏర్పాటు చేయాలి**
**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, అదేవిధంగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు అందించాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పాలకుర్తి మండలంలోని స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈనెల 7నుంచి 11వరకు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా సందర్శించి పరిశీలించారు. జిల్లా కలెక్టర్‌ను స్వామివారి సన్నిధిలో శాలువాతో ఆలయ అధికారులు సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, అలాగే ఎండా కాలం కావడంతో బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సౌకర్యం అందించాలన్నారు. అదేవిధంగా టాయిలెట్ల నిర్వహణ, క్యూలైన్లు, చలువపందిళ్లు, కళ్యాణమండపం, ప్రసాదం కౌంటర్లను తనిఖీచేసి అధికారులకు పలు సూచనలు చేశారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి మందులు, 108వాహనం అందుబాటులో ఉండాలని తెలిపారు. అనంతరం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించారు. అలాగే రికార్డు రూంను తనిఖీచేసి లెటెస్ట్ ఆన్‌లైన్ రికార్డ్ గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకునానరు. ఈమేరకు పెండింగ్ ధరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రాలను పరిశీలించి గృహజ్యోతి, మహాలక్ష్మి పథకానికి సంబంధించి లబ్దిదారుల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో లబ్దిదారుల వివరాలను నమోదు చేసి లబ్దిదారుల నుంచి పథకానికి సంబంధించిన సరైన డాక్యుమెంట్‌లను సేకరించాలన్నారు. అదేవిధంగా ప్రతీరోజు ప్రజాపాలన సేవాకేంద్రాలకు వచ్చిన లబ్దిదారుల వివరాలపై రిజిష్టర్‌ను నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో ఈవో లక్ష్మీ ప్రసన్న, ఎమ్మార్వో వెంకటేశం, ఎంపీడీఓ రాములు తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

**ప్రతి గ్యారంటీ పథకాన్ని తప్పనిసరిగా అమలు చేస్తాం**
**పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి సీతక్క**

*ములుగు, మార్చి 6, (ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్యారంటీ పథకాన్ని తప్పనిసరిగా అమలు చేస్తామని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క)అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని సఫాయి కాలనీలో నివాసం ఉంటున్న జన్ను స్వరూప (సర్వీసు నెంబర్ 10701 03583) వినియోగించిన యూనిట్లు 128 మొత్తం రూ. 608 లు. బి. కొమురైజ్ (సర్వీసు నెంబర్ 10701 02038) వినియోగించిన యూనిట్లు 60 మొత్తం రూ. 233 లు గృహ జ్యోతి సబ్సిడీ క్రింద కరెంట్ బిల్లు ప్రభుత్వం చెల్లించిన జీరో బిల్లులను వారికి మంత్రి సీతక్క బుధవారం అందిండం జరిగింది. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని, అభయ హస్తం గ్యారెంటీ పథకాల అమలును ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇచ్చిన హామీల మేరకు మరో రెండు గ్యారంటీ పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 200 యూనిట్ల వరకు గృహ వినియోగానికి ఉచిత విద్యుత్తు, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ పథకాల అమలును ప్రారంభి ంచామని పేర్కొన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచడం ద్వారా వేల మందికి లబ్ది చేకూరిందని అన్నారు. గత ప్రభుత్వాలు అవలింబించిన ఆర్థిక విధానం వల్ల మన ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతిందని, దానిని సరిచేస్తూ ఒక్కో పథకాన్ని అమలు చేస్తున్నామని సీతక్క వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్.ఈ మల్సూర్, ములుగు డీఈ నాగేశ్వర్ రావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## బల్దియాలో రెవెన్యూ సమస్యల పరిష్కార మేళా

*వరంగల్ కార్పోరేషన్, మార్చి 6 (ప్రభాతవార్త :*

బల్దియాలో నిర్వహించిన రెవెన్యూ సమస్యల పరిష్కార మేళాలో బుధవారం కాశీబుగ్గ సర్కిల్ పరిధికి సంబంధించిన 6, కాజీపేట సర్కిల్ పరిధికి సంబంధించి 10 దరఖాస్తులు మొత్తం 16 దరఖాస్తులు స్వీకరించినట్లు అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ తెలిపారు. ప్రతీ బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో వన్నుల మేళా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో నూతన ఇంటినిర్మాణం, ఇంటిపన్ను, సవరణ, యజమాని పేరు, సవరణ, ఇంటినంబర్‌సవరణ, ఖాళీ స్థలానికి పన్నువిధింపు, ఇంటిపన్ను మార్పు తదితర సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే పరిష్కరిస్తామని అదనపు కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ అనిల్, సీనియర్ అసిస్టెంట్ ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలతో వీడియో కాన్ఫరెన్స్

**అనుసంధానాన్ని ప్రారంభించిన సిఎం**
**హాజరైన ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*ములుగు, మార్చి 6, (ప్రభాతవార్త*



ములుగు జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి పంటల భీమా ఉచితంగా అమలు చేస్తామని తెలిపారు. ఉగాదిలోగా అన్ని రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వ్యవసాయాధికారి వి. విజయ చంద్ర, ములుగు సహాయ సంచాలకులు కె. శ్రీపాల్ ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట వ్యవసాయాధికారులు ఎం. సంతోష్, ఎం. కళ్యాణి, కె. జితెందర్ రెడ్డి, మూడు మండలాల వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ ఫీజ్ వద్దు

*మొదటి పేజి తరువాయి :*




ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, వరంగల్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఆయా నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నేతలు నిరసన తెలిపారు. ఈ సందరర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పేరిట ఫీజుల వసూలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే 2020లో నేటి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఎల్ఆర్ఎస్‌పై కేసీఆర్ ప్రభుత్వాన్ని నిందిస్తూ ప్రజలపై భారం మోపుతున్నారని మాట్లాడారని ..మరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదేంటని ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్ అమలుచేసి ప్రజలపై భారం మోపాలని చూస్తుందని..ఇందుకు ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నామని, గురువారం కలెక్టర్లకు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. అలాగే కాంగ్రెస్ ఆరు హామీల అమలు చేయడంలో విఫలం చెందిందని ఆరోపించారు. ముఖ్యంగా డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇంతవరకు మాఫీ చేయలేదని విమర్శించారు. రైతులను నమ్మించి మోసం చేశారని ధ్వజమెత్తారు. పూర్తిస్థాయిలో రైతుబంద్ కూడా అందించకుండా రైతులను ఆగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటాలు చేస్తుందని హామీ ఇచ్చారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటాలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా జిల్లా బీఆర్ఎస్ నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

